News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :274 | ఖమ్మం | సోమవారం నవంబర్ 18, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## కాషాయ పార్టీకి ఝలక్.. ఆప్‌లో చేరిన బీజేపీ మాజీ ఎమ్మెల్యే



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)లోకి వలసలు ఊపందు కున్నాయి. కాషాయ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే ఒకరు ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) గూటికి చేరారు. బీజేపీ మాజీ ఎమ్మెల్యే అనిల్ ఝా ఆదివారం(నవంబర్ 17) ఆప్

వివరాలు 2లో..



# కిషన్ రెడ్డి గుజరాత్ గులాం

సబర్మతి నది ప్రక్షాళన చేసినప్పుడు ఆయన ఎందుకు మాట్లాడలేదు?

## మూసీని బాగుచేయడం కాషాయ పార్టీకి ఇష్టం లేదు

- ఎవరు అడ్డుకున్నా మూసీ పునరుజ్జీవం ఆగేది లేదు
- 11 ఏండ్లలో ప్రధాని మోదీ చేసేందేమీ లేదు
- మహారాష్ట్రను దోచుకునేందుకు ఇద్దరు గుజరాతీలు వచ్చారు
- ధారావి ప్రాజెక్టుతో పెద్ద మొత్తంలో దోపిడీకి ప్లాన్
- మహారాష్ట్రలో బీజేపీ కూటమికి ఓటమి తప్పదు
- నాగ్‌పూర్‌లో సీఎం రేవంత్ రెడ్డి

వివరాలు 2లో..

## బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం పటాపంచలైంది

- కాళేశ్వరంపై బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేశారు
- కాళేశ్వరం వల్లే వరిసాగు పెరిగిందన్న బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం పటాపంచలైంది: రేవంత్ రెడ్డి
- వరి ఉత్పత్తిలో చరిత్ర సృష్టించిన తెలంగాణ
- కాళేశ్వరంతో సంబంధం లేకుండా రికార్డు స్థాయిలో వరిధాన్యం పండిందన్న రేవంత్
- ఇది తెలంగాణ రైతుల ఘనత అని కితాబు



## తెలంగాణలో ఇద్దరు సీఎంలు

- తెలంగాణకు రేవంత్, కేటీఆర్ ఇద్దరు సీఎంలు అన్న బండి సంజయ్
- కేటీఆర్ నటన చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని వ్యాఖ్య
- కేటీఆర్ కు తెలియకుండానే ఫోన్ ట్యాపింగ్ జరుగుతుందా అని ప్రశ్న

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. కేటీఆర్ చాలా అమాయకంగా నటిస్తున్నారని, ఆయన నటనను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. కేటీఆర్ కు తెలియకుండానే ఫోన్ ట్యాపింగ్ జరుగుతుందా? అని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం ప్రాజెక్ట్ కుంభకోణం అంశాల్లో అరెస్టులు జరుగుతాయని కాంగ్రెస్ నేతలు చెప్పారని... కానీ, కాంగ్రెస్ హైకమాండ్ ను బీఆర్ఎస్ నేతలు కలవగానే కాళేశ్వరం స్కామ్ ఎటు పోయిందో? అని ఎద్దేవా చేశారు. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు కలిసి నాటకాలు చేస్తున్నాయని బండి సంజయ్ అన్నారు. రాష్ట్రంలో ఇద్దరు సీఎంలు ఉన్నారని... ఒకరు రేవంత్ రెడ్డి, మరొకరు కేటీఆర్ అని చెప్పారు. RK (రేవంత్, కేటీఆర్) బ్రదర్స్ పాలన కొనసాగుతోందని చెప్పారు. బీఆర్ఎస్ ఒక విధ్వంసకర పార్టీ అని... ఆ పార్టీని నిషేధించాలని అన్నారు. బీఆర్ఎస్ ను నియంత్రించాల్సిన బాధ్యత రేవంత్ పై ఉందని... ఆయన అసమర్థత వల్లే బీఆర్ఎస్ నేతలు రెచ్చిపోతున్నారని మండిపడ్డారు. బీజేపీని అడ్డుకోవడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ నాటకాలు ఆడుతున్నాయని విమర్శించారు.

వివరాలు 2లో..

## కిషన్ రెడ్డి మూసీ నిద్ర ఫొటోషూట్ కోసమే

తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



- అధికార కాంగ్రెస్... విపక్ష బీజేపీ, బీఆర్ఎస్ మధ్య మూసీ వార్
- మూసీ నిద్ర చేపట్టిన బీజేపీ నేతలు
- ఓ బస్తీలో కిషన్ రెడ్డి మూసీ నిద్ర
- ఒక్క రోజు నిద్రతో ఏం సాధించారన్న మహేశ్ కుమార్ గౌడ్

వివరాలు 2లో..

## ఈవీ.. రయ్‌రయ్..

- విద్యుత్ వాహనాలు కొంటే.. రోడ్ ట్యాక్స్, రిజిస్ట్రేషన్ రుసుం మినహాయింపు
- నేటి నుంచి అమల్లోకి సరికొత్త పాలసీ
- వెల్లడించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- రెండో బండిపై 2 శాతం అదనపు పన్నునూ మినహాయిస్తామని స్పష్టీకరణ



విద్యుత్ వాహనాలు(ఈవీ) కొనుగోలు చేయాలనుకునేవారికి శుభవార్త. రోడ్ ట్యాక్స్, వాహన రిజిస్ట్రేషన్ రుసుముల్ని 100 శాతం మినహాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో వాహన కాలుష్యాన్ని తగ్గించేందుకు 'ఈవీ నూతన పాలసీ'ని రూపొందించామని.. ఈ సరికొత్త విధానం సోమవారం నుంచి అమల్లోకి వస్తుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. కొత్త వాహనం ఏ కంపెనీది కొనుగోలు చేస్తారో మీ ఇష్టం.. విద్యుత్‌తో నడిచేదే కొనండి, భవిష్యత్ తరాల్ని కాలుష్యం నుంచి రక్షించండని ఆయన రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. పరిమిత సంఖ్యలో వాహనాలకే గత ప్రభుత్వం ఈవీ పాలసీని రూపొందించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన నూతన విధానంలో వాహనాల సంఖ్యపై పరిమితుల్ని ఎత్తేసినట్లు ప్రకటించారు. ఆదివారమిక్కడ సచివాలయంలో నూతన ఈవీ విధానం వివరాలను అధికారులతో కలిసి పొన్నం వెల్లడించారు. "2026 డిసెంబరు 31 వరకు రాష్ట్ర పరిధిలో విద్యుత్ వాహనాలు ఎన్ని రిజిస్ట్రేషన్ అయితే అన్నింటికీ ఇది వర్తిస్తుంది. అవసరమైతే ఈ గడువును పొడిగించే

వివరాలు 2లో..

## విద్యార్థుల మరణాలకు సీఎందే బాధ్యత



- కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యంతో 11 నెలల్లో 42 మంది మృతి
- మాజీ మంత్రి హరీశ్‌రావు

కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే గురుకులాల్లో విద్యార్థులు మరణిస్తున్నారని భారాస సీనియర్ నేత, మాజీమంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. గురుకులాల్లో విద్యార్థులకు ఫుడ్‌పాయిజన్లు, ఆత్మహత్యలు.. ప్రభుత్వ హత్యలేనని ఆరోపించారు. విద్య, గిరిజన, ఎస్సీ, మైనార్టీ సంక్షేమశాఖల నిర్వహణలో సీఎం నిర్లక్ష్యం విద్యార్థులకు శాపంగా మారిందని, ఈ ఘటనలకు రేవంత్‌రెడ్డి బాధ్యత

వివరాలు 2లో..

## సూపర్ సిక్స్ కాదు.. సూపర్ బాదుడు



ఏపీ సీఎం చంద్రబాబు సూపర్ సిక్స్ హామీలను గాలికి వదిలేసి సూపర్ బాదుడు అమలు చేస్తున్నారని మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మండిపడ్డారు. ఒకపక్క పెరిగిన పేదలు గగ్గోలు పెడుతుంటే చంద్రబాబు మాత్రం నిర్మల సీతారామన్‌ను ఒక పర్సెంట్ జీఎస్టీ పెంచుకోవటానికి అనుమతి

వివరాలు 2లో..

## ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం... రైతుల కోసం వాట్సాప్ నెంబర్

- రైతులు ధాన్యం విక్రయించేందుకు సులభమైన ప్రక్రియ వాట్సాప్ ద్వారా సేవలు
- రైతులు ధాన్యం విక్రయించేందుకు టైమ్ స్లాట్ విధానం




రైతులు తమ ధాన్యం విక్రయించేందుకు ఏపీ ప్రభుత్వం ఓ ప్రత్యేక వాట్సాప్ నెంబరును అందుబాటులోకి తీసుకువచ్చింది. ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు 73373 59375 నెంబరు ద్వారా ఏపీ ప్రభుత్వం సేవలు అందించనుంది. ఈ నెంబరుకు వాట్సాప్ లో హాయ్ అని సందేశం పంపగానే, ఏఐ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా సేవలు అందుబాటులోకి వస్తాయి.
దీనిపై ఏపీ ఆహారం, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. రైతులు తమ ధాన్యం విక్రయించే క్రమంలో వారికి సమయం వృథా కాకుండా ఈ వాట్సాప్ నెంబరును

వివరాలు 2లో..

## కలెక్టర్ పై దాడి చేయించింది కేటీఆరే



- అమాయకులను కేటీఆర్ బలి చేస్తున్నారన్న సురేఖ
- కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని విమర్శ
- వరంగల్ ను రాష్ట్రానికి రెండో రాజధాని చేసే దిశగా అడుగులు పడుతున్నాయని వ్యాఖ్య

వివరాలు 2లో..

# బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం పటాపంచలైంది

కాళేశ్వరం వల్లే తెలంగాణ వరిసాగు పెరింగిందని బీఆర్ఎస్ నాయకులు చేసిన తప్పుడు ప్రచారం పటాపంచలైందని సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. ఈ ఏడాది తెలంగాణాలో వరి సాగు ఎక్కువుగా ఉందంటూ.. సన్న వడ్లకు బోనస్ కూడా ఇస్తున్నామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ తో సంబంధం లేకుండానే వరిసాగు పెరిగిందన్నారు. మేడిగడ్డ కుంగిపోవడంతో నీళ్లు నిల్వ చేసే పరిస్థితి లేదని సీఎం రేవంత్ తెలిపారు. దేశంలోనే వరి సాగు, ధాన్యం ఉత్పత్తితో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. పంజాబ్ ను అధిగమించి చరిత్ర సృష్టించింది. వానాకాలం సీజన్ లో గతంలో ఎన్నడూ లేని విధంగా 66.77 లక్షల విస్తీర్ణంలో వరిసాగు జరిగింది. ఏకంగా 153 లక్షల టన్నుల వరి ఉత్పత్తి జరిగింది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎన్డీఎస్ఏ సూచనల మేరకు అన్నారం... సుందిళ్లలో కూడా నీటిని నిల్వ చేయలేదన్నారు. కాళేశ్వరంతో సంబంధం లేకుండా తెలంగాణ ఆవిర్భావం తరువాత తొలిసారి రికార్డు స్థాయిలో వరిధాన్యం పండిందన్నారు. తెలంగాణ రైతులు వరిధాన్యాన్ని అధికంగా
పండించి ఎంతో ఘనత సాధించారని సీఎం రేవంత్ రైతులను కొనియాడారు. వారి శ్రమకు తగిన ఫలితాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ రైతు.. దేశానికే గర్వకారణమయ్యాడంటూ... ఈ ఘనత సాధించిన రైతుసోదరులను సీఎం రేవంత్‌రెడ్డి అభినందించారు.

# ఈవీ.. రయ్‌రయ్..

- మొదటి పేజి తరువాయి

విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుంది. పన్నులు, ఫీజుల మినహాయింపుతో ఏటా రూ.వందల కోట్ల ఆదాయం రాష్ట్ర ప్రభుత్వం కోల్పోతుంది. ద్విచక్రవాహనాలు, కార్లు, ఆటోలు, ఆర్టీసీతోపాటు ఐటీ, ఫార్మా సహా ఇతర కంపెనీలు తమ ఉద్యోగుల రవాణా కోసం ఎలక్ట్రిక్ బస్సులు కొంటే రోడ్డు ట్యాక్స్, రిజిస్ట్రేషన్ ఫీజులో 100 శాతం మినహాయింపు ఇస్తాం" అని తెలిపారు. సమావేశంలో రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, కమిషనర్ సురేంద్రమోహన్, జేటీసీ రమేశ్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ప్రస్తుత నిబంధనల మేరకు రెండో వాహనం కొంటే వాహనదారు అదనంగా 2 శాతం పన్ను చెల్లించాలి. రెండో బండి ఎలక్ట్రిక్ వాహనం కొన్న వారికి 2 శాతం అదనపు పన్నును మినహాయిస్తామని మంత్రి పొన్నం 'ఈనాడు'తో పేర్కొన్నారు. ఎలక్ట్రిక్ వాహన నూతన పాలసీకి సంబంధించిన జీవో 41ని రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్ ఆదివారం జారీ చేశారు. ఎలక్ట్రిక్ వాహనాలు– ద్విచక్ర వాహనాలు, కార్లు, కమర్షియల్ ప్యాసింజర్ వాహనాలైన ట్యాక్సీలు, టూరిస్టు క్యాబ్‌లు, మూడు చక్రాల ఆటోలు, తేలికపాటి గూడ్సు వాహనాలు, ట్రాక్టర్లు, బస్సులకు రోడ్ ట్యాక్స్, రిజిస్ట్రేషన్ ఫీజులో 100 శాతం మినహాయింపు ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

# సూపర్ సిక్స్ కాదు.. సూపర్ బాదుడు

- మొదటి పేజి తరువాయి

అడుగుతున్నారుని అన్నారు. మాజీ మంత్రి కారుమూరి ఆదివారం తణుకు వైయస్ఆర్‌సీపీ ఆఫీసులో మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు సంపద సృష్టిస్తాం పేదవారిని లక్షాధికారిని చేస్తామని చంద్రబాబు అబద్దాలు చెప్పాడు. ఆనాడు బాదుడే బాదుడు అని తిరిగిన చంద్రబాబు ఇప్పుడు చేస్తున్నదేంటి?. సూపర్ సిక్స్ హామీలను చంద్రబాబు గాలికి వదిలేశారు.. ప్రజలకు సూపర్ బాదుడు అమలు చేస్తున్నారు.నాణ్యమైన కరెంట్ ఇస్తామని కరెంట్ చార్జీలు పెంచబోమని చెప్పి సూపర్ బాదుడు బాదుతున్నారు. ఆనాడు లోకేష్ రైతులను ఉద్దేశించి స్మార్ట్ మీటర్లు ఎవరూ పెట్టుకోవద్దని, అవి బిగిస్తే బద్దలు కొట్టాలని చెప్పాడు. ఇప్పుడు కేంద్రంతో కుమ్మక్కై స్మార్టుగా స్మార్టు మీటర్లు బిగించేస్తున్నారు. ఇది రైతులను మోసం చేసినట్లు కాదా?. వందల కోట్లు చందాలు వసూలు చేసి అగ్గిపెట్టె, కొవ్వొత్తులకి అయిపోయాయని మోసం చేశారు. అన్ని నిత్యవసర ధరలను ఇష్టానుసారం పెంచేశారు.ఒక్కసారి గమనిస్తే నూనె దగ్గర నుండి పప్పులు, ఉప్పులు, కూరగాయలు అన్నీ కూడా దారుణంగా పెంచేశారు. ఇప్పటికీ వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో ఉన్న ధరలను ప్రజలకు ఒక్కసారి గమనించుకోండి. ఒక పక్క పేద ప్రజలు గగ్గోలు పెడుతుంటే చంద్రబాబు మాత్రం ఒక పర్సెంట్ జీఎస్టీ పెంచుకోవడానికి ఆర్థిక మంత్రిని అనుమతి అడుగుతున్నారు. అన్నీ అబద్దాలు చెప్పి ప్రజలను మోసం చేసి వచ్చారు కూటమి నేతలు. నలభై ఏళ్ల ఇండస్ట్రీ అని చెప్పే మీరు ఎక్కడ సంపద సృష్టించారు. ఎన్నికల సమయంలో పవన్ కళ్యాణ్ వాలంటీర్లపై నిందలు మోపారు. అసెంబ్లీ సాక్షిగా అన్ని నిజాలు బయటకు వస్తున్నాయి. మరి ఇప్పుడేం సమాధానం చెబుతారు' అని ప్రశ్నించారు.

# ఆరని మంటలు

## మణిపూర్‌లో మంత్రి, ముగ్గురు ఎమ్మెల్యేల ఇళ్లకు నిప్పు

## మరో ఎమ్మెల్యే ఇంటిపైనా దాడి

## ముఖ్యమంత్రి ఇంటిపై దాడిని అడ్డుకున్న భద్రతా సిబ్బంది

## ప్రభుత్వానికి ఎన్‌పీపీ మద్దతు ఉపసంహరణ



మణిపుర్‌లో మళ్లీ చెలరేగిన హింస తీవ్రరూపం దాలుస్తోంది. శనివారం రాత్రి ఒక మంత్రి, ముగ్గురు ఎమ్మెల్యేల ఇళ్లకు అల్లరి మూక నిప్పు పెట్టింది. ఇళ్లలోని వస్తువులను ధ్వంసం చేసిన దుండగులు ఆ తర్వాత నిప్పంటించారు. ముగ్గురు భాజపా, ఒక కాంగ్రెస్ నేత ఇళ్లపై ఈ దాడి జరిగింది. సమాచారం అందుకున్న భద్రతా సిబ్బంది వెంటనే అగ్నిమాపక వాహనాలను తెప్పించి మంటలను ఆర్పేశారు. మరోవైపు ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ పూర్వీకుల ఇంటిపై దాడి చేసేందుకు అల్లరి మూక ప్రయత్నించగా భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. ఆదివారం సాయంత్రం ఇంఫాల్‌లోని మరో భాజపా ఎమ్మెల్యే ఇంటిని ధ్వంసం చేశారు. అంతకుముందు శనివారం ఉదయం ముగ్గురు మంత్రులు, ఆరుగురు ఎమ్మెల్యేల ఇళ్లపై అల్లరి మూక దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. కర్ఫ్యూ కొనసాగుతున్నా దాడులు యథేచ్ఛగా కొనసాగడం గమనార్హం. మరోవైపు బీరేన్ సింగ్ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరిస్తున్నట్లు నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పీపీ) ప్రకటించింది.

నైంతోకాంగ్‌లోని మంత్రి గోవిందాస్ ఇళ్లకు దుండగులు నిప్పు పెట్టారు.

లాంగ్‌మైడాంగ్ బజార్‌లోని భాజపా ఎమ్మెల్యే రాధేశ్యామ్ ఇంటికీ నిప్పంటించారు.వాంజింగ్ తేంతాస్ భాజపా ఎమ్మెల్యే ఇంటినీ తగులబెట్టారు.

ఖుంద్రక్‌పామ్ కాంగ్రెస్ ఎమ్మెల్యే లోకేశ్వర్ ఇంటికి నిప్పు పెట్టారు.

ఇంఫాల్‌లో భాజపా ఎమ్మెల్యే రబీంద్రో పూర్వీకుల ఇంటిపై ఆదివారం సాయంత్రం అల్లరి మూక దాడి చేసింది. ఆ సమయంలో ఆయన తండ్రి ఇంట్లోనే ఉన్నారు. ఆందోళకారుల సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తానని ఆయన తెలిపారు.ఇళ్లకు నిప్పు పెట్టిన సమయంలో మంత్రి, ఎమ్మెల్యేల కుటుంబ సభ్యులెవరూ ఇళ్లలో లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

**సీఎం పూర్వీకుల ఇంటి వద్దకు..**

శనివారం రాత్రి అల్లరి మూక లువాంగ్‌షాంగ్‌భంలోని ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ పూర్వీకుల ఇంటివైపు వెళ్లారు. అయితే భద్రతా సిబ్బంది వారిని 200 మీటర్ల దూరంలోనే అడ్డుకున్నారు. ఇంఫాల్ లోయలోని 5 జిల్లాల్లో నిరవధిక కర్ఫ్యూ కొనసాగుతోంది. ఆదివారం ఉదయం పరిస్థితులు అదుపులో ఉన్నా ఉద్రిక్తత కొనసాగుతోంది. ఇంటర్నెట్ సేవలపై నిషేధం కొనసాగుతోంది. జిరిబంలో మిలిటెంట్లు ముగ్గురు మహిళలు, ముగ్గురు చిన్నారులను అపహరించి హతమార్చిన ఘటనతో అల్లర్లు చెలరేగాయి. అవి హింసాత్మకంగా మారి మంత్రులు, ఎమ్మెల్యేల ఇళ్లపై దాడులకు దారితీశాయి.

**శాంతి స్థాపనకు అన్ని చర్యలు: అమిత్ షా**

మణిపుర్‌లో పరిస్థితులను కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆదివారం సమీక్షించారు. శాంతి స్థాపనకు అవసరమైన అన్ని చర్యలను తీసుకోవాలని భద్రతా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

**ప్రధాని మోదీ పర్యటించాలి: రాహుల్ గాంధీ**

మణిపుర్‌లో పరిస్థితులు మరింత తీవ్రంగా మారుతున్నాయని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రంలో పర్యటించి శాంతి భద్రతలు నెలకొనేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

**ప్రభుత్వానికి ముప్పేమీ లేదు**

మణిపుర్‌లో ప్రశాంత పరిస్థితులను నెలకొల్పడంలో బీరేన్ సింగ్ ప్రభుత్వం విఫలమైనందుకు నిరసనగా మద్దతు ఉపసంహరిస్తున్నట్లు ఎన్‌పీపీ ప్రకటించింది. ఈ పార్టీకి ఏడుగురు ఎమ్మెల్యేలున్నారు. అయితే బీరేన్ సింగ్ ప్రభుత్వానికి వచ్చిన ముప్పేమీ లేదు. 60 మంది సభ్యులున్న అసెంబ్లీలో భాజపాకు 32 మంది సభ్యులున్నారు. వీరితోపాటు నాగా పీపుల్స్ ఫ్రంట్ (ఎన్‌పీఎఫ్)కు చెందిన ఐదుగురు, జేడీయూకి చెందిన ఆరుగురు ఎమ్మెల్యేల మద్దతూ భాజపాకు ఉంది.

# కలెక్టర్ పై దాడి చేయించింది కేటీఆరే

లగచర్లలో కలెక్టర్ పై దాడి చేయించింది బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆరేనని మంత్రి కొండా సురేఖ ఆరోపించారు. వెనుక ఉండి కేటీఆర్
దాడి చేయించారని అన్నారు. అమాయకులను కేటీఆర్ బలి చేస్తున్నారని చెప్పారు.ఫోన్ ట్యాపింగ్ లో ఉన్న అధికారులను విదేశాల్లో దాచారని కొండా సురేఖ విమర్శించారు. బీఆర్ఎస్ నేతలకు పిచ్చి పట్టిందని... వాళ్లంతా సైక్రియాటిస్ట్ కు చూపించుకోవాలని అన్నారు. వాస్తవాలు వెలుగు చూసిన తర్వాత కేటీఆర్ పై చర్యలు తీసుకుంటామని చెప్పారు. గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ దుష్టపాలనను అంతమొందించి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా విజయోత్సవ సభను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా లక్ష మంది మహిళలతో విజయోత్సవ సభను నిర్వహిస్తామని తెలిపారు. వరంగల్ ను రాష్ట్రానికి రెండో రాజధానిగా చేసే దిశగా అడుగులు పడుతున్నాయని చెప్పారు.

# మహారాష్ట్రలో పవన్ కల్యాణ్ 'జై తెలంగాణ' నినాదం

- మొదటి పేజి తరువాయి

ప్రాంతాల్లో తెలంగాణ వారు పెద్ద సంఖ్యలో ఉండటాన్ని గుర్తు చేశారు.

**తెలంగాణ పోరాటాల గడ్డ**

"మీ అందరిలో చాలా మంది పక్కనే ఉన్న తెలంగాణ నుంచి వచ్చారు. జై తెలంగాణ. మీకు తెలుసు కదా తెలంగాణ అంటే నా గుండె ఎలా కొట్టుకుంటుందో... నాకు ఇష్టమైన పాట మీకు తెలుసుకదా! బండెనక బండి కట్టి పదహారు బండ్లు కట్టి... ఏ బండి వెనుక పోతవ్ కొడకో నైజాము సర్కారోడ... అలాంటి పోరుగడ్డ తెలంగాణ నుంచి వచ్చారు మీరు. మీరు మహారాష్ట్రలో ఉన్నా తెలంగాణ పోరాట స్ఫూర్తితో గుండెల్లో మరాఠా శౌర్యాన్ని నింపుకొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోలేకపోయింది" అని పేర్కొన్నారు.

**భారీగా స్పందన..**

మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో తెలంగాణ అంశాన్ని పవన్ కల్యాణ్ ప్రస్తావించినప్పుడు స్థానికుల నుంచి, అభిమానుల నుంచి భారీ స్థాయిలో హర్షం వ్యక్తమైంది. ఆయన ప్రసంగించినంత సేపూ మంచి స్పందన కనిపించింది.

# కిషన్ రెడ్డి మూసీ నిద్ర ఫొటోషూట్ కోసమే

తెలంగాణలో అధికార కాంగ్రెస్... విపక్ష బీజేపీ, బీఆర్ఎస్ మధ్య మూసీ వార్ జరుగుతున్న సంగతి తెలిసిందే. మూసీ సుందరీకరణ, మూసీ ప్రక్షాళన పేరిట రేవంత్ సర్కారు భారీ ప్రాజెక్టు చేపట్టగా... తీవ్రస్థాయిలో విమర్శలు, ఆరోపణలు చేస్తున్న బీజేపీ నేతలు మూసీ నిద్ర పేరిట కార్యాచరణకు తెరలేపారు.

కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి కూడా మూసీ పరీవాహక ప్రాంతంలోని ఓ బస్తీలో మూసీ నిద్ర చేపట్టారు. దీనిపై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. మూసీ ప్రాజెక్టును ఆపేందుకు బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలకు పాల్పడుతున్నాయని మండిపడ్డారు. కిషన్ రెడ్డి మూసీ నిద్ర ఫొటోషూట్ కోసమేనని విమర్శించారు.

ఒక్క రోజు నిద్ర చేసి ఏం సాధించారని ప్రశ్నించారు. మూసీ పరీవాహక ప్రాంతంలో మూడు నెలలు ఉంటే అక్కడి ప్రజల అవస్థలు తెలుస్తాయని అన్నారు. మూసీ నది పక్కన 3 నెలలు బస చేయాలని సవాల్ చేస్తున్నామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. తాను కూడా 3 నెలలు మూసీ పక్కనే బస చేస్తానని తెలిపారు. మూసీ ప్రజలు అనారోగ్యాల పాలవుతుండడం విపక్ష నేతలకు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో గ్రాఫ్ పడిపోయినప్పుడు మాత్రమే కిషన్ రెడ్డి బయటికి వస్తారని మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ను కాపాడేందుకు కిషన్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.

# విద్యార్థుల మరణాలకు సీఎందే బాధ్యత

- మొదటి పేజి తరువాయి

వహించాలని డిమాండ్‌చేశారు. గడిచిన 11 నెలల కాంగ్రెస్ పాలనలో 42 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. సంగారెడ్డి జిల్లా బీసీ గురుకుల పాఠశాలలో మరో విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన ఎంతో కలచివేసిందని, విద్యార్థుల ప్రాణాలు కాపాడాల్సిన ప్రభుత్వం చోద్యం చూస్తోందని అన్నారు. వరసగా విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దునిద్ర వీడడం లేదని పేర్కొన్నారు. ఆదివారమిక్కడ పత్రికా ప్రకటన విడుదల చేశారు. "గురుకులాల్లో విద్యార్థులకు భోజనంలో నాణ్యత లేకుంటే జైలుకు పంపిస్తామన్న సీఎం, ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదు. వాంకిడి గురుకులంలో చదువుకోవాల్సిన బాలిక 17 రోజులుగా నిమ్స్‌లో వెంటిలేటర్‌పై కొట్టుమిట్టాడుతోంది. దీనికి కారణం ఎవరు? ఉన్నతస్థాయికి చేరుకుని తల్లిదండ్రుల కలల్ని సాకారం చేయాలనుకున్న బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థిని బలవన్మరణానికి పాల్పడింది. సంగారెడ్డిలో చిన్నారి ఆత్మహత్య చేసుకుంది... ఈ సంఘటనలకు కారణం ఎవరు? నెలకు సగటున ముగ్గురు ప్రాణాలు కోల్పోతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత బాసర ట్రిపుల్ ఐటీలోనూ ముగ్గురు చనిపోయారు. భారాస హయాంలో దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచిన గురుకులాలు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో రోజురోజుకూ దిగజారుతూ నరక కూపాలుగా మారుతున్నాయి. సీఎం నిర్వహించే శాఖల్లో పరిస్థితి ఇలా ఉంటే, మిగతా శాఖల పనితీరు ఎలాఉందో అర్థం చేసుకోవచ్చు. సీఎం వెంటనే కార్యాచరణ ప్రారంభించి విద్యార్థుల ప్రాణాలు పోకుండా చర్యలు తీసుకోవాలి. ఈ మరణాలకు ప్రభుత్వం బాధ్యత వహించి, విద్యార్థుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వీడాలి... భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి." అని డిమాండ్ చేశారు.

# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం... రైతుల కోసం వాట్సాప్ నెంబర్

- మొదటి పేజి తరువాయి

తీసుకువచ్చామని చెప్పారు. వాట్సాప్ ద్వారా రైతులు తమ ధాన్యం విక్రయించేందుకు స్లాట్ బుక్ చేసుకోవచ్చని, నిర్దేశించిన సమయంలో వెళ్లి కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్లి ధాన్యం విక్రయించవచ్చని నాదెండ్ల వివరించారు.

ఈ వాట్సాప్ నెంబరు ద్వారా సేవలు పొందాలనుకునే రైతులు తొలుత తమ ఆధార్ కార్డుతో కేవైసీ చేయించుకోవాల్సి ఉంటుంది.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దేగల అంజయ్య యాదవ్.



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబరు 17.** వలిగొండ యాదాద్రి :ప్రజాపాలనను అందిస్తూ ప్రతి క్షణం పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాజకీయ లబ్ధికోసం ప్రతిపక్షాలు విమర్శించడము విడ్డురంగా ఉందని కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు దేగల అంజయ్య యాదవ్ అన్నారు.

ప్రజల కోసం పని చేసే పాలకులను అడ్డుకొని రాజకీయ ప్రయోజనాలను పొందాలనుకొనే పార్టీలు నాయకులకు పరాభావం తప్పదని ఆయన తెలిపారు మూసి ప్రక్షాళన హైడ్రా వంటి చర్యలు ప్రజల బాగోగులను దృష్టిలో ఉంచుకొని చేపట్టినవేవని అన్నారు గత పది సంవత్సరాలలో రాష్ట్రము అదొగతి పాలుకావడానికి కారణమైన వారు ఇప్పుడు ప్రతిపక్షములో ఉండి అనవసరమైన ఆరోపణలు విమర్శలు చేయడం హాస్యపదమని తెలిపారు ఇప్పటికైనా రాజకీయ ప్రయోజనాలను వదిలివేసి ప్రజల కోసము రేవంత్ రెడ్డి సారథ్యములో ప్రజాప్రభుత్వం చేపడుతున్న పనులకు సహకారం అందించాలని సూచించారు

## గ్రూప్- 3 పరీక్షా కేంద్రం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్ ),నవంబర్ 17,** కొత్తగూడెం ఎస్సార్ గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో ఈరోజు జరుగుతున్న గ్రూప్ 3 పరీక్షల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షా సమయంలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలన్నారు. అభ్యర్థుల ను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే పరీక్ష కేంద్రాలకు అనుమతించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోనికి ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని ఆయన చెప్పారు.అభ్యర్థులు అరగంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్'ను అందజేసిన ఎమ్మెల్యే డా" తెల్లం వెంకట్రావు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 17,** చర్ల మండలంలోని పులి గుండాల గ్రామానికి చెందిన వాస్తవ్యులు కృష్ణ 42, 000/- అనారోగ్య నిమిత్తం మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక నాయకుల సమన్వయంతో క్యాంపు కార్యాలయం వేదికగా సంబధిత లబ్ధిదారుడి కి అందజేసిన నియోజకవర్గ ఎంఎల్ఏ డాక్టర్ తెల్లం వెంకటరావు". ఈ కార్యక్రమంలో మండల నాయకులు జోడి చలపతి గారు-ఇతర నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన చారిటబుల్ ట్రస్ట్ అధినేత్రి

### చారిటబుల్ ట్రస్ట్ అధినేత్రి గాదెల సుధారాణి రత్న ప్రభాకర్ రెడ్డి

**కొల్లాపూర్ నవంబర్ 17 (సీకే న్యూస్):** కొల్లాపూర్ మడలం మొల్ల చింలపల్లి గ్రామానికి చెందిన గండి చెన్నమ్మ గండి నరసింహ ఆహ్వానం మేరకు ఆదివారం నిహారిక - నరేష్ వివాహానికి హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆయురారోగ్యలతో అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు.



# కిన్నెరసాని లో పుట్టి ట్రయల్ రన్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),నవంబర్ 17,**జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధిలో భాగంగా కిన్నెరసాని ప్రాజెక్ట్ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కిన్నెరసాని ప్రాజెక్ట్ కుడి కాలువలో పుట్టి ద్వారా పర్యాటకులను ఆకర్షించే విధంగా పుట్టిలో ప్రయాణించి కలెక్టర్ ట్రైల్ రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిలో ప్రయాణించడం ద్వారా పర్యాటకులకు మంచి అనుభూతి కలుగుతుందని అన్నారు. కిన్నెరసాని ప్రాజెక్టు పరిసర ప్రాంతాలు వీక్షిస్తూ పర్యాటకులు ఈ పుట్టి ప్రయాణం చేయడం ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణం మరియు కిన్నెరసాని అందాలను పర్యాటకులకు మరింత చేరువ చేస్తుందని ఆయన అన్నారు. అదేవిధంగా మత్స్యకారులు వీటిని నడిపించడం ద్వారా వారికి ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉందని తెలిపారు. కిన్నెరసాని నీ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం లో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు. కిన్నెరసాని ప్రాజెక్టు పర్యటనకు పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా పుట్టి లో ప్రయాణించిన కలెక్టర్ అధికారులకు పర్యాటకుల కు భద్రతకు తీసుకోవలసిన జాగ్రత్తలు చేపట్టవలసిన చర్యలపై తగు సూచనలు చేశారు. అతి త్వరలో లబ్ధిదారుల ను ఎంపిక చేసి విజయవంతంగా ఈ కార్యక్రమాన్ని మొదలు పెడతామన్నారు.ప్రాజెక్టు పార్కు నందు చేయవలసిన అభివృద్ధి పనులు, పర్యాటకులకు కల్పించాల్సిన సౌకర్యాలు పరిశీలించారు. ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లి ని అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), నవంబర్ 17,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు ఆదివారం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించినారు. మరియు అన్న ప్రాశనలు, వాహన పూజలు, తల నీలాలు, అమ్మ వారికి ఒడి బియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మ వారిని దర్శించుకొని తీర్ద ప్రసాదములను స్వీకరించారు. కార్తీక మాసమును పురస్కరించుకొని దేవస్థానంలో గల శివలింగమునకు ఉదయం "మహన్యాస పూర్వక రుద్రాభిషేకం" దేవస్థాన వేదపండితులు, అర్చకులచే నిర్వహించ బడినది. ఈ సందర్భంగా శ్రీ స్వామివారికి అభిషేకం, హారతి, మంత్ర పుష్పం కార్యక్రమాలు నిర్వహించబడినవి. కార్తీకమాసం నెలరోజుల పాటు శ్రీ స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం మరియు సాయంత్రం ఆకాశదీపోత్సవం, దీపారాధన నిర్వహించబడును. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి సిబ్బంది పర్యవేక్షించినారు.

# సిపిఎం మహాసభల జయప్రదం కై సమావేశం



**వేములపల్లి సికె న్యూస్ నవంబర్ 17** సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని వేములపల్లి సిపిఎం పార్టీ కార్యాలయంలో కోడి రెక్క వెంకన్న అధ్యక్షతన మండల కేంద్రంలో కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగినది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర సిపిఎం కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ హాజరై మాట్లాడుతూ మండలంలో పార్టీ బలోపేతానికి అందరూ శ్రమించి పనిచేయాలని ప్రతి కార్యకర్త కంకణ బద్ధులై నిర్ణయం తీసుకోవాలని అట్లాగే మహాసభకు విరివిగా విరాళాలు మండలంలో ఉన్న ప్రతి కుటుంబాన్ని కలిసి సేకరించాలని మహాసభ సందర్భంగా డిసెంబర్ 2వ తారీకున జరిగే మహాసభను జయప్రదం చేయుటకు కొరకై భారీగా జన సమీకరణ చేయాలని అన్నారు ఈ సందర్బంగా మహాసభ యొక్క పోస్టర్ని మండల నాయకత్వంతో కలిసి విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శిలు పాధురి శశిధర్ రెడ్డి,రోండి శ్రీనివాస్,జిల్లా కమిటీ సభ్యులు రెమడాల పరుశు రాములు,పోలే పోయిన వరలక్ష్మి,నాయకులు పాల్వాయి రామిరెడ్డి,కందుల నాగిరెడ్డి,మద్దిరాల సత్యనారాయణ రెడ్డి,శీలం చిన్న సైదులు,రెమడాల బిక్షం,చల్లబట్ల ప్రణతి రెడ్డి, మాజీ ఎంపీటీసీ చల్లబట్ల చైతన్య,పెంటమల్ల సుకన్య,బంటు ఎల్లయ్య,అనిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,శీలం పద్మ,వడ్డగాని సైదులు,పుట్టా రేణయ్య పాల్గొన్నారు

# చెరువులను నింపెందుకు ప్రత్యేక ప్రణాళిక


**మడుగులపల్లి సీకే న్యూస్ నవంబర్ 17**

మడుగులపల్లి మండల పరిధిలోని తోపుచర్ల గ్రామంలో వరద కాలువ నీటితో చెరువులను నింపేందుకు ప్రత్యేక ప్రణాళికతో 5 మోటార్ల 63 వోల్టేజ్ ట్రాన్స్ఫార్మర్ ను విద్యుత్ అధికారుల సహాయంతో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సహకారంతో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గడ్డం పురుషోత్తం రెడ్డి (జి పి ఆర్) ఆధ్వర్యంలో చెరువును నింపే న ఈ కార్యక్రమం ద్వారా చెరువులు నిండి గ్రామాల్లో భూగర్భ జలాలు పెరిగి రైతులకు సాగు నీటి కొరత కొంత మేరకు తీరుతుందన్నారు. ఇట్టి కార్యక్రమంలో తోపుచర్ల గ్రామ అధ్యక్షులు గౌని నిరంజన్, కాంగ్రెస్ యువజన నాయకులు గడ్డం పురుషోత్తం రెడ్డి, మాజీ సర్పంచ్ మంగ యాదయ్య, బైరెడ్డి సైదిరెడ్డి, మల్లారెడ్డి, బొడ్డు లింగయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో తుంబూరు దయాకర్ రెడ్డి పర్యటన

## పలు వివాహాది శుభకార్యాక్రమలకు హాజరు





**సికె న్యూస్ ప్రతినిధిఖమ్మం :** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి జిల్లాలో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా చింతకాని మండలం రామకృష్ణాపురంలో కన్నెబోయిన నాగేశ్వరరావు గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్నారు. ముదిగొండ మండలం న్యూలక్ష్మీపురం, పమ్మి గ్రామాల్లో, బోనకల్ మండలం చిరునోముల, మధిర మండలం వంగవీడు, నిదానపురం గ్రామాల్లో, ఖమ్మం రూరల్ మండలం తెల్దారుపల్లి, ఖమ్మం నగరంలోని ఎంబీ గార్డెన్స్ లో జరిగిన వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్తీకమాస వనసమారాధన వేడుకలో పాల్గొన్నారు.

# రిజర్వేషన్ అమలుపై ప్రభుత్వానికి నివేదిక సమర్పణ....

**తెలంగాణ వెనుకబడిన తరగతుల డెడికేషన్ కమీషన్ చైర్మన్ బూసాని వేంకటేశ్వర రావు**
**స్థానిక సంస్థల ఎన్నికలలో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ లు**
**ఖమ్మం కలెక్టరేట్ లో ఉమ్మడి ఖమ్మం జిల్లా వివిధ సంఘాల నుంచి స్థానిక సంస్థలు రిజర్వేషన్ దామాషాపై అభిప్రాయాలను తెలుసుకున్న కమీషన్ చైర్మన్**





**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం,నవంబర్ -17:**
స్థానిక సంస్థలలో రిజర్వేషన్ అమలు చేసేందుకు వివిధ సంఘాల నుండి వచ్చిన ప్రతిపాదనలను క్రోడీకరిస్తూ నివేదికను ప్రభుత్వానికి నిర్ణీత సమయంలో సమర్పిస్తామని తెలంగాణ వెనుకబడిన తరగతుల డెడికేషన్ కమీషన్ చైర్మన్ బూసాని వేంకటేశ్వర రావు అన్నారు.ఆదివారం ఖమ్మం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థలలో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల గుర్తింపును పేర్కొనే అంశంపై ఉమ్మడి జిల్లా పరిధిలో నిర్వహించిన బహిరంగ విచారణలో తెలంగాణ వెనుకబడిన తరగతుల డెడికేషన్ కమీషన్ చైర్మన్ బూసాని వేంకటేశ్వర రావు, సెక్రటరీ బి. సైదులు, ఖమ్మం అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు.
మొదట కలెక్టరేట్ ఆవరణలో రిజిస్ట్రేషన్ సెంటర్, నమోదు కేంద్రంను కమిషన్ చైర్మన్ పరిశీలించారు. అనంతరం వివిధ సంఘాలు, వ్యక్తుల నుండి విజ్ఞాపణలు స్వీకరించారు. కమీషన్ చైర్మన్ కు వడ్డెర సంఘం ప్రతినిధులు, సంచార జాతుల ప్రతినిధులు, విశ్వ బ్రాహ్మణ, విశ్వకర్మ సంఘాలు, ముస్లిం, మైనారిటీ, మత్స్యకారుల సంఘం, ఆల్ ఇండియా ఓబిసి కులాల, పూసల, చాకలి, దుదెకులు, యాదవ, గొల్ల కురుమ, సంచార ముస్లిం జాతి, కుమ్మరి, ఎంబీసీ సంఘాల ప్రతినిధులు, వివిధ సంఘాల ప్రతినిధులు స్థానిక సంస్థలలో రిజర్వేషన్ దామాషా అమలు, తమ వర్గాలకు ఉన్న వివిధ సమస్యలపై అభిప్రాయాలు తెలుపుతూ విజ్ఞాపణలు అందజేశారు. ఈ సందర్భంగా కమీషన్ చైర్మన్ బూసాని వేంకటేశ్వర రావు మాట్లాడుతూ, స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతుల ప్రజల రిజర్వేషన్ దామాషా ఖరారు చేసేందుకు ప్రభుత్వం డెడికేటెడ్ బీసీ కమిషన్ ను ఏర్పాటు చేసిందని తెలిపారు. రిజర్వేషన్ సంబంధిత అంశాలు మాత్రమే తెలియ జేయాలని, మిగిలిన అంశాలు బీసీ కమీషన్ పర్యటనలో తెలపాలని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన సర్వేలో విశ్వ బ్రాహ్మణ, విశ్వకర్మ క్రింద వృత్తుల జనాభా వివరాలు విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ క్రింద నమోదు చేసి గుర్తించాలని కోరగా, ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని కమిషన్ చైర్మన్ తెలిపారు. కార్పొరేటివ్ సొసైటీ యాక్ట్ కింద నిర్వహించే ఎన్నికలు రాష్ట్ర ఎన్నికల సంఘం పరిధిలోకి రావని, ఆ అంశం తన పరిధిలో లేదని అన్నారు. స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ దామాషా అమలుపై వివిధ సంఘాల ప్రతినిధుల నుంచి సేకరించిన ప్రతిపాదనలు, అభిప్రాయాలను ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం నెలలో నివేదిక ఇవ్వనున్నట్లు చైర్మన్ తెలిపారు.
ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ ఉప సంచాలకులు వి. రమేష్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల బిసి సంక్షేమఅధికారులు జి. జ్యోతి, ఇ.ఇందిర, బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత, సహాయ బిసి సంక్షేమ అధికారులు, వసతి గృహ సంక్షేమ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వ నమోదులో హ్యాట్రిక్ సొంతం చేసుకోవాలి: రాష్ట్ర మంత్రి నిమ్మల

## పట్టభద్రుల ఓటు నమోదులో సమన్వయ కమిటీ సభ్యుల పనితీరు భేష్



టిడిపి సభ్యత నమోదులో పాలకొల్లు నియోజకవర్గం గత రెండు పర్యాయాలు వరుసగా ప్రథమ స్థానంలో నిలిచిందని, ఈసారి మనమే ముందుండి హ్యాట్రిక్ ను సొంతం చేసుకోవాలని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన టిడిపి సమన్వాయ కమిటీ సభ్యుల సమావేశంలో మంత్రి రామానాయుడు మాట్లాడారు. రాష్ట్రంలో టిడిపి సభ్యత్వ నమోదుకు వర్గాల ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుందని పది రోజుల్లో 30 లక్షల సభ్యత్వాల నమోదు జరిగిందన్నారు. పాలకొల్లు నియోజక వర్గానికి వస్తే పది రోజుల్లో 48 వేల 900 సభ్యత్వాలు పూర్తయ్యాయని తెలుపుతూ సభ్యత్వ నమోదు ప్రక్రియ పట్ల మంత్రి రామానాయుడు సంతృప్తి వ్యక్తం చేశారు. మిగిలిన రోజుల్లోనూ ఇదే స్ఫూర్తితో పార్టీ శ్రేణులంతా పనిచేస్తూ ప్రతి బూత్ లో రోజు 50 కి తగ్గకుండా సభ్యత నమోదు జరగాలన్నారు. ఈ విధంగా జరిగితే మంచి ఫలితాలు ఉంటాయని గత రెండు పర్యాయాలు రాష్ట్రంలో మనమే మొదటి స్థానంలో ఉన్నామని ఈసారి అది నిలుపుకోవాలని మంత్రి తెలిపారు. నియోజకవర్గంలో గ్రాడ్యుయేట్ ఓటు నమోదులో రాష్ట్రంలోనే ముందున్నామని అందుకు పార్టీ ముఖ్య నేతలను, శ్రేణులను మంత్రి రామానాయుడు అభినందించారు. ఇంకా కొంతమంది ఓటు నమోదు చేసుకోవాలని అటువంటి వారిని గుర్తించి నమోదు జరిగేలా చూడాలన్నారు. సమావేశంలో నాయకులు పాల్గొన్నారు.

# సీతానగరంలో శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ట





జగ్గంపేట మండలం సీతానగరం గ్రామంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయం ప్రారంభించి ఆదివారం విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. మూడు రోజులుగా జరుగుతున్న కార్యక్రమం మొదటిరోజు ఆలయమంతా సర్వాంగ సుందరంగా అలంకరించి కోలాటాలతో స్వామివారి విగ్రహాలను ఊరేగించారు. రెండో రోజు హోమాలు యజ్ఞలు నిర్వహించారు. ఆదివారం నాడు ఆలయ ప్రతిష్ట విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిటిడి పాలకమండలి సభ్యులు, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై స్వామి వారి ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో చుట్టుపక్కల ప్రాంత నాయకులు భక్తులు సహాయ సహకారాలతో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయం నిర్మాణం చేపట్టి పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ సతీమణి జ్యోతుల లక్ష్మీదేవి, మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, పాండ్రంగి రాంబాబు, వేములకొండ జోగారావు, బోధ శివ, కొండ్రోతు శ్రీను, సీతానగరం గ్రామంలోని నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో పోటీతత్వం ఉజ్వల భవితకు దోహదం:దండు కృష్ణంరాజు




విద్యార్థులో పోటీతత్వం ఉజ్వల భవితకు దోహదపడుతుందని జిన్నూరు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు దండు కృష్ణంరాజు పేర్కొన్నారు. పోడూరు మండలం జిన్నూరు శాఖా గ్రంధాలయంలో జరుగుతున్న 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన క్విజ్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు భవిష్యత్తులో ఉద్యోగ ఎంపికకు జరిగే పోటీ పరీక్షలలో పాల్గొని విజయం సాధించడానికి దోహదపడతాయని అన్నారు. ప్రధానోపాధ్యాయులు కె శ్రీనివాస రావు, ఉపాధ్యాయులు కాటం శిరీష సిహెచ్ అన్నపూర్ణేశ్వరరావు క్విజ్ కార్యక్రమం నిర్వహించారు. గ్రంథ పాలకురాలు బత్తుల జోగారత్నం తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# సమిష్టిగా ఆర్థిక, సామాజిక రాజకీయ, వ్యాపార పరంగా పరిణితి సాధించాలి: మంత్రి నిమ్మల

**పాలకొల్లు పలుచోట్ల వన సమారాధన కార్యక్రమాలకు హాజరైన మంత్రి నిమ్మల**



ఐక్యమత్యంతో సమిష్టిగా ఆర్థిక, సామాజిక, రాజకీయ, వ్యాపార పరంగా పరిణితి సాధించాలని అందుకు విద్య ఎంతో అవసరమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఆదివారం పాలకొల్లు నియోజవర్గంలో ఆయా ప్రదేశాల్లో ఆయా సంఘాల వారు నిర్వహించిన వన సమారాధన కార్యక్రమాల్లో హాజరై మాట్లాడారు.పాలకొల్లు పెనుమదం రహదారిలో క్షిరపురి శాలివాహన కుమ్మర్ల సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన సమారధన, పూలపల్లి రహదారిలో పాలకొల్లు పట్టణ దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్తిక వన సమారాధన, సుభాష్ స్కూల్ లో పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్తిక వన సమారాధన, లైన్స్ హాల్ లో దేవ తెలకుల సంఘం ఆధ్వర్యంలో రజతోత్సవ కార్తీక వన సమారాధన, %వా% కన్వెన్షన్లో కాకతీయ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వన సమారాధన, యలమంచిలిలో శ్రీ కృష్ణదేవరాయ కాపు సంఘం ఆధ్వర్యంలో కార్తిక వన సమారాధన మంత్రి నిర్మల రామానాయుడు హాజరై మాట్లాడారు.

# రాజ్యాంగం ఎఫెక్ట్... ఏపీ అసెంబ్లీలో ఇలా జరిగితే.. జగన్ సభ్యత్వం రద్దే!

ప్రస్తుతం ఏపీలో హాట్ టాపిక్‌గా మారిన విషయం.. వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ సభలకు గైర్హాజరు అవుతుండడమే. ఇప్పటికి రెండు సార్లు సభలు జరిగాయి. ప్రస్తుతం జరుగుతున్నది మూడో సభ.. పైగా బడ్జెట్ సమావేశాలు. తొలి సభకు వచ్చిన జగన్ ఆయన 10 మంది ఎమ్మెల్యేలు.. ప్రమాణ స్వీకారం చేసి చక్కా వెళ్లిపోయారు. రెండోసారి జూలైలో జరిగిన సభలకు.. వచ్చి గవర్నర్ ప్రసంగానికి అడ్డుతగిలి రగడ చేసి.. రచ్చ సృష్టించి వెళ్లిపోయారు. ఇక, ఇప్పుడు మూడోసారి సభలు జరుగుతున్నాయి. అయితే.. ఈ సభలకు అసలు హాజరే కావడం లేదు. పైగా రాబోమని చెప్పేశారు.దీంతో జగన్ చుట్టూ విమర్శలు.. వివాదాలు జరుగుతున్నాయి. ఆయన రాజీనామా చేయాలని.. సభలకు వెళ్లనప్పుడు పదవులు ఎందుకని ఆయన సోదరి షర్మిల కూడా నిప్పులు చెరుగుతున్నారు. ఇక, రాజకీయ పక్షాలు.. అనుకూల మీడియా సైతం.. జగన్‌ను తప్పుబడుతూనే ఉన్నాయి. అయినా.. జగన్‌లో ఎక్కడా మార్పు రావడం లేదు. మరోవైపు.. రోజూ అసెంబ్లీలో జగన్ ప్రస్తావన వస్తూనే ఉంది. జగన్ సభకు రావాలని కూటమి పార్టీల ఎమ్మెల్యేలు, మంత్రులు కూడా సూచిస్తున్నారు. ఇవన్నీ జగన్‌కు తెలిసి కూడా ఆయన మౌనంగా ఉన్నారు. మీడియా సమావేశాలకు మాత్రమే పరిమితం అయ్యారు.అయితే..ఇప్పుడు ఒక సంచలన వ్యవహారం తెరమీదికి తెరమీదికి వచ్చింది. మాజీ ఐపీఎస్ ఉమేష్‌చంద్ర పీవీజీ చేసిన ట్వీట్ సోషల్ మీడియాలో దుమ్మురేపుతోంది. ఇది .. అసెంబ్లీవ్యవహారాలకు సంబంధించిన భారత రాజ్యాంగం ప్రస్తావించిన కీలక విషయం. రాజ్యాంగంలో అసెంబ్లీ, పార్లమెంటు అంశాలకు సంబంధించి.. అనేక ఆర్టికల్స్ ఉన్నాయి. అవి సభ్యులు.. పార్టీలు ఎలా వ్యవహరించాలన్న విషయాలను సూత్రీకరించాయి. అదేవిధంగా చెప్పినట్టు చేయకపోతే.. ఏం చేయాలో కూడా దిశానిర్దేశం చేశాయి. దీనిని బట్టి.. సభలకు రాని సభ్యులు తమ సభ్యత్వాన్ని ఆటోమేటిక్‌గా కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. ఇదే విషయాన్ని ఉమేష్ చంద్ర స్పష్టం చేశారు.



**ఆర్టికల్ 190**

రాజ్యాంగంలోని ఆర్టికల్ 190 సభ్యులు, సభలకు రావాల్సిన విధానాలను స్పష్టం చేసింది. దీనిలో మొత్తం 4 క్లాజులు ఉన్నాయి. వీటిలోనూ ప్రధానంగా 3(ఏ), 3(బీ) అత్యంత కీలకంగా ఉన్నాయి. వరుసగా ఎవరైనా సభ్యుడు కనుక 60 రోజుల పాటు సభలకు హాజరు కాకపోతే.. సదరు సభ్యుడి సభ్యత్వం(ఎమ్మెల్యే) ఆటోమేటిక్‌గా ఖాళీ అవుతుందని(రద్దు) ఈ ఆర్టికల్ కుండబద్దలు కొడుతోంది. ఇదే విషయాన్ని ఉమేష్ చంద్ర ప్రస్తావిస్తూ.. జగన్ పేరును ఉటంకించారు. జగన్ కనుక 60 రోజుల పాటు సభలకు వెళ్లకపోతే ఆయన సభ్యత్వం రద్దవుతుందన్నది(ఆయనేకాదు.. ఎవరైనా సరే) ఈ ఆర్టికల్ సారాంశంగా పేర్కొన్నారు.

**ఇలా జరిగినప్పుడే!!**

మన రాజ్యాంగం చిత్రమైంది. ఇదే 190 ఆర్టికల్ 4వ క్లాజులో మరో ప్రస్తావన కూడా ఉంది. ఏదైనా సభ వరుసగా 60 రోజుల పాటు నిర్విరామంగా జరిగినప్పుడు మాత్రమే.. సభకు హాజరు కాని సభ్యుల సభ్యత్వం రద్దవుతుందని పేర్కొన్నారు.

అంటే.. అసెంబ్లీ వరుసగా 60 రోజులు కార్యక్రమాలు జరుపుకోవాలి. అంతేకాదు.. ఈ 60 రోజుల వ్యవధిలో వరుసగా నాలుగు రోజులు సెలవు ఇచ్చినా.. మధ్యలోనే ప్రోరోగ్ చేసినా.. ఆర్టికల్ 190లోని 3 క్లాజ్ సభ్యులకు వర్తించదు. కాబట్టి.. ఉమేష్ చంద్ర చెప్పింది.. రాజ్యాంగంలో ఉన్నది కరెక్టే అయినా.. అదే రాజ్యాంగంలో ఉన్న క్లాజ్ 4 ఆఫ్ 190 అమలైనప్పుడు మాత్రమే జగన్ సహా వైసీపీ ఎమ్మెల్యేల సభ్యత్వం రద్దవుతుంది. లేకపోతే..అప్పటి వరకు ఎలా ఆడుకున్నా రక్షణ ఉన్నట్టే!!

# ఇజ్రాయెల్‌కు ఊహించని పరిణామం.. ప్రధాని లక్ష్యంగా..

దాడులు, ప్రతిదాడులతో పశ్చిమాసియా అట్టుడుకుతూనే ఉంది. ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న ఉత్కంఠ వాతావరణం కనిపిస్తూనే ఉంది. హెజ్బొల్లా అంతమే లక్ష్యంగా కొద్ది రోజులుగా ఇజ్రాయెల్ దాడులు కొనసాగిస్తోంది. హమాస్, హెజ్బొల్లా లక్ష్యంగా దాడులు జరుగుతూనే ఉన్నాయి. ఈ దాడుల్లో ఇప్పటికే వందలాది మంది చనిపోయారు. ఆ మధ్య హెజ్బొల్లా అధినేత నస్రల్లాను హతమార్చి ఆ సంస్థను దారుణమైన దెబ్బతీశారు. తాజాగా.. ఇజ్రాయెల్‌కు ఊహించని దెబ్బతగిలింది. ఇప్పటివరకు పైచేయి సాధిస్తూ వచ్చిన ఇజ్రాయెల్‌కు అనూహ్య పరిణామం ఎదురైంది. ఏకంగా ఆ దేశ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు నివాసంపై దాడి చేశారు. ఆయన స్వస్థలం సిజేరియాలో నిన్న అర్ధరాత్రి దాటిన తరువాత నెతన్యాహును టార్గెట్ చేస్తూ దాడులకు పాల్పడ్డారు. గుర్తు తెలియని వ్యక్తులు రెండు ఫ్లాష్ బాంబులను ఆయన నివాసంపై విసిరారు. అయితే.. ఈ రెండు కూడా ఆయన ఇంటి ఆవరణలోనే పడడంతో ఎలాంటి ప్రాణనష్టం కానీ, ఆస్తినష్టం కానీ సంభవించలేదు. అయితే.. ఈ ఘటన జరిగినప్పుడు ప్రధాని నెతన్యాహు గానీ, ఆయన ఫ్యామిలీ మెంబర్స్ గానీ ఆ ఇంట్లో లేరు. కాగా.. ఈ ఫ్లాష్ బాంబులను ఎవరు విసిరారు..? ఈ దాడికి పాల్పడింది ఎవరు..? అనేది ఇంకా క్లారిటీ రాలేదు. ఈ ఘటనపై అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నామని ఇజ్రాయెల్ పోలీసులు, షిన్‌బెట్ ఇంటర్నల్ సెక్యూరిటీ ఏజెన్సీ అధికారులు వెల్లడించారు. మిలిటెంట్ గ్రూపులే ఈ ఘాతుకానికి పాల్పడి ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. హైఫా నగరానికి దక్షిణం వైపుల 20 కిలోమీటర్ల దూరంలో సిజేరియా ఉంటుంది. తరచూ హెజ్బొల్లా ఈ ప్రాంతంపై దాడులు సాగిస్తుంటుంది. నెతన్యాహు నివాసం ఉంటున్న ప్రాంతాన్ని హైసెక్యూరిటీ జోన్‌గా ప్రకటించారు. హమాస్, హెజ్బొల్లా లక్ష్యంగా ఇన్నాళ్లు రెచ్చిపోయిన ఇజ్రాయెల్‌కు



ఇది ఊహించని పరిణామం అనే చెప్పాలి. గతంలోనే చాలా సార్లు నెతన్యాహుకు బెదిరింపులు వచ్చాయి. చంపేసి తీరుతామంటూ ఆ సంస్థలు ప్రకటించాయి. అయినప్పటికీ ఎక్కడా వెనక్కి తగ్గకుండా తమ దాడులను కొనసాగిస్తూనే ఉన్నారు. అయితే.. నెతన్యాహు ఇంటిపై ఇలా బాంబులను కురిపించడం నెలరోజుల వ్యవధిలో ఇది రెండోసారి. కాగా.. ఈ దాడుల కోసం మూడు అన్ మ్యాన్డ్ ఏరియల్ వెహికల్స్‌ను వినియోగించినట్లుగా ఇజ్రాయెల్‌కు చెందిన హీబ్రూ అనే మీడియా కథనాన్ని ప్రచురించింది. మరోవైపు.. ఈ దాడిపై ఇజ్రాయెల్ సైతం తీవ్రంగా స్పందించింది. నెల రోజుల్లోనే రెండు సార్లు ప్రధాని లక్ష్యంగా చేయడాన్ని తీవ్రంగా పరిగణించింది. తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించింది. ఈ ఘటనపై ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఇసాక్ హెర్జోగ్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

# పవన్ జీ కంటెంట్ చూడండి !



జనసేన అధినేత, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రస్తుతం మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన ధాటీగా ప్రసంగాలు చేస్తున్నారు. ఆయన స్పీచ్ అక్కడ అందరికీ ఆకట్టుకుంటోంది. ఒక విధంగా చెప్పాలీ అంటే జోరు చేస్తున్నారు.అయితే పవన్ కళ్యాణ్ తన స్పీచ్ లో కంటెంట్ ని కూడా జాగ్రత్తగా చూసుకోవాలని అంటున్నారు. ఆయన సనాతన ధర్మం అని ఒకసారి అంటున్నారు. అదే టైం లో మరోసారి ఇంకో మాట మాట్లాడుతూ తన కంటెంట్ తో కాస్తా కన్ ఫ్యూజ్ చేస్తున్నారు అని అంటున్నారు.ఆయన మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సనాతన ధర్మం గురించి మాట్లాడుతూనే మరో వైపు భోకార్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ మీద విమర్శలు చేస్తూ కులం పేరుతో కాంగ్రెస్ దేశాన్ని విభజిస్తోందని కామెంట్స్ చేశారు. కులం రిజర్వేషన్ల పేరుతో దేశాన్ని కాంగ్రెస్ విడగొట్టాలని చూస్తోంది అని పవన్ కళ్యాణ్ అన్నారు.ఇక దేశాన్ని ఏకత్రాటి మీద తీసుకుని రాగల సత్తా ప్రధాని నరేంద్ర మోడీకి మాత్రమే ఉందని పవన్ చెప్పారు. భారత్ లో హిందూ ముస్లిం క్రిస్టియన్ అన్న భేద భావం లేదని కూడా ఆయన అన్నారు. దానికి ఉదాహరణలను చూపిస్తూ అమీర్ ఖాన్ సల్మాన్ ఖాన్, షారూక్ ఖాన్లు భారత్ లో సూపర్ స్టార్లుగా ఉన్నారని గుర్తు చేశారు.అలాగే అబ్దుల్ కలాం ని గుండెల్లో పెట్టుకున్న దేశం భారత్ అన్నారు. అటువంటి భారత్ కి కులం పేరుతో రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ విడగొట్టాలని చూస్తోంది అని అన్నారు. అయితే సనాతన ధర్మం అంటూ పవన్ చెబుతున్న దాంట్లోనే కులాల ప్రస్తావన ఉంటుందని అంటున్న వారూ ఉన్నారు.సనాతన ధర్మం దేశాన్ని వెనక్కి తీసుకుని వెళ్తుందని పాత విధానాల వల్ల దేశం ఇబ్బంది పడుతుందని కూడా వామపక్షాలతో పాటు ఇతర నాయకులు అంటూంటారు. మరి పవన్ సనాతన ధర్మం గురించి ఒక వైపు చెబుతూ కాంగ్రెస్ కులాల పేరుతో చీలుస్తుందని చెప్పడం పట్ల మాత్రం చర్చ సాగుతోంది.

పవన్ ని ఏమైనా అంటే అభిమానులు ఆయన జన సైనికులు బాధపడతారు కానీ ఆయన తన కంటెంట్ విషయంలో మరింత జాగ్రత్తగా చూసుకోవాలి కదా అని అంటున్న వారూ ఉన్నారు. నిజానికి సనాతన ధర్మమే కులాలకు మూలంగా మారిందని మేధావుల నుంచి అంటున్న మాట. ఆ భావజాలం వల్ల దేశంలో మళ్ళీ వర్ణ వ్యవస్థ మరింత బలోపేతం అయితే అది దేశానికి ఇబ్బందిగా ఉంటుందని కూడా అంటారు.

ఇక కాంగ్రెస్ కులాలను విడదీస్తోందని పవన్ చెప్పడం పట్ల కూడా విమర్శలు ఉన్నాయి. ఈ దేశంలో రిజర్వేషన్లు ఉన్నాయి. కులాలూ ఉన్నాయి. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఆయా కులాలకు దక్కాలని కాంగ్రెస్ అంటోందని చెబుతున్నారు. ఇందులో చీల్చడం అన్న ప్రస్తావన ఎందుకు వస్తుందని ప్రశ్నిస్తున్నారు.

ఏది ఏమైనా కుల రహిత సమాజం అంటే అది అభ్యుదయం లాంటిదే అలాంటి దాని కోసం అంతా కృషి చేయాల్సిందే అని మేధావులతో పాటు అందరి మాటగా ఉంటుంది. కానీ సనాతన ధర్మంలో అది సాధ్యపడుతుందా లేదా అన్నది కూడా చూడాలని అంటున్నారు. ఏది ఏమైనా పవన్ కళ్యాణ్ ఇండియా కూటమి నేతలను ధాటీగా విమర్శిస్తున్నారు. కాంగ్రెస్ విధానలను కూడా ఆయన తప్పు పడుతున్నారు.అదే సమయంలో ఆయన కాంగ్రెస్ దేశాన్ని చీలుస్తోంది అని చేస్తున్న విమర్శల మీదనే చర్చ సాగుతోంది. మరో వైపు చూస్తే ఈ దేశంలో అన్ని మతాలకు తగిన గౌరవం మర్యాద ఇస్తున్నారు అన్నది అంతా అంగీకరించాల్సిందే అని పవన్ ఆ విషయంలో బాగానే చెప్పారు అని అంటున్నారు. మొత్తం మీద చూస్తే మహారాష్ట్రలో పవన్ స్పీచ్ లో చాలా అంశాలను టచ్ చేసారు. అవి జనాలకు ఎంత మేర ఆకట్టుకుంటాయన్నది చూడాల్సిందే అని అంటున్నారు.

## పాడె మోసిన చంద్రబాబు.. డప్పు కొట్టిన మంద కృష్ణ!



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి సోదరుడు నారా రామ్మూర్తి నాయుడి అంత్యక్రియలు ఈ రోజు ఆయన స్వగ్రామం తిరుపతి జిల్లా నారావారిపల్లెలో జరిగాయి. ఈ సందర్భంగా అంత్యక్రియలు ప్రభుత్వ అధికార లాంఛనాలతో నిర్వహించారు. ఈ సమయంలో తన సోదరుడి పాడెను సీఎం చంద్రబాబు మోశారు!ఈ అంత్యక్రియల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, రామ్మూర్తి నాయుడి తనయుడు, సినీ నటుడు నారా రోహిత్, ఆయన అన్న నారా గిరీష్ తో పాటు పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. తల్లితండ్రుల అంతిమ సంస్కారాలు నిర్వహించిన చోటే రామ్మూర్తినాయుడి అంత్యక్రియలు నిర్వహించారు.ఈ సమయంలో తమ్ముడి పాడేను సీఎం చంద్రబాబు మోయగా.. ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ డప్పు కొట్టారు. ఈ సందర్భంగా... 1997లో నారావారిపల్లి నుంచి ఉద్యమాన్ని మొదలుపెట్టిన రోజు నారా రామ్మూర్తినాయుడు ఇంట్లోకి పిలిచి ఆప్యాయంగా చూసుకున్నారని.. వాళ్ల తల్లితండ్రుల ఆశీస్సులు ఇప్పించి పంపారని గుర్తుచేసుకున్నారు. ఆయనకు డప్పుకొట్టి నివాళి అర్పించినట్లు తెలిపారు.కాగా... సుమారు వారం రోజులుగా హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రామ్మూర్తినాయుడు కార్డియక్ అరెస్ట్ తో శనివారం ఉదయం కన్ను మూసిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో సినీనటుడు మోహన్ బాబుతో పాటు పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు రామ్మూర్తినాయుడికి నివాళులర్పించారు.

## భారత్ మరో మైలురాయి.. హైపర్ సోనిక్ క్షిపని ప్రయోగం సక్సెస్

భారత్ మరో అరుదైన ఘనతను సాధించింది. మొదటిసారి దీర్ఘశ్రేణి హైపర్ సోనిక్ క్షిపణిని విజయవంతంగా ప్రయోగించింది. తద్వారా దీర్ఘశ్రేణి హైపర్ సోనిక్ క్షిపణులున్న జాబితాలో భారత్ సైతం చేరింది. కాగా.. ఒడిశా తీరంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఐలాండ్‌లో ఈ ఉదయం ఈ క్షిపణి పరీక్ష సక్సెస్‌ఫుల్‌గా జరిగింది. క్షిపణి పరీక్ష విజయవంతం అయినట్లు దేశ రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రకటించారు.

హైపర్ సోనిక్ క్షిపణి ప్రయోగానికి సంబంధించిన వీడియోను ఈ మేరకు రక్షణ శాఖ 'ఎక్స్'లో పోస్ట్ చేసింది. 1500 కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాలను సైతం ఛేదింగల సామర్థ్యం ఈ క్షిపణికి ఉంది. దీంతో భారత్ మరో మైలురాయిని క్రాస్ చేసింది. పలురకాల వార్ హెడ్‌లను అమర్చేలా దీనిని డిజైన్ చేశారు. క్షిపణి గమనాన్ని వివిధ వేదికల నుంచి జాగ్రత్తగా ట్రాక్ చేసినట్లు పేర్కొంది. చివరి దశలో అత్యంత కచ్చితత్వంతో లక్ష్యాన్ని ఢీకొన్నట్లు డీఆర్డీవో సైతం వెల్లడించింది.ప్రయోగం విజయవంతం కావడంపై రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. దీర్ఘశ్రేణి హైపర్ సోనిక్ క్షిపణి విజయవంతం చేసినందుకు బృందాన్ని అభినందించారు. భారతదేశం ప్రధాన మైలురాయిని సాధించిందని పేర్కొన్నారు. ఇది చారిత్రాత్మక క్షణం అని వివరించారు. ఈ క్షిపణి గంటకు 6,200 కిలోమీటర్లకు పైగా వేగంతో ప్రయాణించగలదు. దీనికి మరింత పదును పెడితే గంటకు 24,140కిలోమీటర్ల వేగాన్ని సైతం అందుకోగలవు. అంత స్పీడ్‌లో శత్రుదేశాల రాడార్లు, గగనతల రక్షణ వ్యవస్థలకు చిక్కకుండా తన దిశను మార్చుకోగలదు. దీనికి ఘన ఇంధన ఇంజిన్ అమర్చి ఉండడంతో దాదాపు 30 కిలోమీటర్ల ఎత్తుకు చేరుకుంటుంది. అక్కడి నుంచి రాకెట్ ఇంజిన్ సెపరేట్ అవుతుంది. దీనికి అమర్చిన గ్లైడ్ వెహికల్ మాత్రం లక్ష్యం దిశగా దూసుకుపోతుంది. రక్షణ వ్యవస్థలను ఛేదించి దాడిచేసే హైపర్ సోనిక్ ఆయుధాలను రష్యా తయారుచేసింది. చైనా సైతం 2017లో డీఎఫ్ 17 మధ్యశ్రేణి క్షిపణిపై అమర్చిన హైపర్ సోనిక్ ఆయుధాన్ని పరీక్షించింది. చైనా లాంగ్ మార్చ్ రాకెట్‌తో ఫోబ్స్‌ను పోలిన ఆయుధాన్ని పరిశీలించింది. అమెరికా సైతం తాజాగా హైపర్ సోనిక్ పరిజ్ఞానాన్ని విజయవంతం చేసింది. మరోవైపు.. భారత్, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, ఉత్తర కొరియాలు ఈ తరహా పరిజ్ఞానానికి ప్రయోగాలను ముమ్మరం చేశాయి. అయితే.. తాజాగా భారత్ ప్రయోగించి సక్సెస్ అయింది.

## హైదరాబాద్‌లో వెలుగులోకి రియల్ ఎస్టేట్ మోసం.. ఒక్కొక్కరు 40 లక్షలకు పైగా కట్టారంట.!

'ఫ్రీ లాంచ్' పేరుతో హైదరాబాద్‌లో మరో మోసం వెలుగుచూసింది. బంజారాహిల్స్ లోటస్ పాండ్‌లోని కొంపల్లి వెంచర్ భారతి బిల్డర్స్ ఫైనాన్షియర్ సునీల్ కుమార్ అహుజ నివాసం వద్ద కొంపల్లి వెంచర్ బాధితులు ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేసి, సునీల్ కుమార్ అహుజాపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేశారు.భారతి బిల్డర్స్ కొంపల్లి వెంచర్ బాధితులు ఏమంటున్నారంటే.. కొంపల్లిలోని ప్రైమ్ ఏరియాలో ఆరున్నర ఎకరాలు విస్తీర్ణంలో భారతి బిల్డర్స్ వద్ద ల్యాండ్ కొనుగోలు కోసం తామంతా డబ్బులు కట్టామని చెప్పారు. 450 కస్టమర్స్ పొట్ట కొట్టి 200 కోట్ల ల్యాండ్ ఫ్రీగా కొట్టేద్దామని చూస్తున్నారని భారతి బిల్డర్స్‌పై బాధితులు ఆరోపించారు. ఇప్పటివరకు తమకు ల్యాండ్ రిజిస్ట్రేషన్ చేయలేదని, పైగా తమ డబ్బులు తిరిగి ఇవ్వలేదని బాధితులు వాపోయారు. నాలుగు సంవత్సరాల నుంచి భారతి బిల్డర్స్ వారు తమను తిప్పుతూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కొక్కరు 40 లక్షలు పైగా ల్యాండ్ కోసం డబ్బులు కట్టామని, కేవలం కొంపల్లి భారతి బిల్డర్స్ బాధితులు చెప్పారు.రూ.80 కోట్ల వరకు అమౌంట్ కట్టామని తెలిపారు. భూబకాసురుడు సునీల్ కుమార్ అహుజాపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భారతి బిల్డర్స్ శివరామకృష్ణ.. సునీల్ కుమార్ అహుజా వద్ద కొంపల్లికి చెందిన వెంచర్ ల్యాండ్ పేపర్స్ తనఖా పెట్టి డబ్బులు తీసుకున్నాడని, ఈ విషయం తమకు చెప్పకుండా బాధితుల వద్ద రిజిస్ట్రేషన్‌ల పేరుతో డబ్బులు వసూలు చేశారనేది ప్రధాన ఆరోపణ. గతంలో పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని, సీసీఎస్ లో కూడా ఫిర్యాదు చేశాం కానీ ఇప్పటివరకు కేసు నమోదు చేయలేదని బాధితులు చెప్పారు. తమకు ఇకనైనా ప్రభుత్వం న్యాయం చేయాలని బాధితులు గోడు వెళ్లబోసుకున్నారు.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

# ప్రతి రూపాయికి రెండున్నర రూపాయిలు

ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) ప్రపంచంలోని సుప్రసిద్ధ అంతరిక్ష సంస్థల్లో ఒకటి. ఇస్రో స్పేస్ ఏజెన్సీలో పెట్టుబడి పెట్టిన డబ్బు సమాజానికి మేలు చేసిందా లేదా అనే అంశంపై భారత అంతరిక్ష సంస్థ ఇటీవల జరిపిన అధ్యయనంలో ఆ సంస్థ ఖర్చు చేసే ప్రతి రూపాయికి రూ. 2.5 రాబడి వస్తుందని ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ తెలిపారు. అంతరిక్షయానం చేసే దేశాల మధ్య ఆధిపత్యం కోసం పోటీ పడడం కంటే దేశానికి సేవ చేయడమే ఇస్రో లక్ష్యమని స్పష్టం చేశారు. “చంద్రునిపైకి వెళ్లడం ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. మేము నిధుల కోసం ప్రభుత్వంపై మాత్రమే ఆధారపడలేం. మనం వ్యాపార అవకాశాలను సృష్టించుకోవాలి” అని ఆయన అన్నారు.కర్ణాటక ప్రభుత్వంలోని సాంఘిక సంక్షేమ శాఖ డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఈ డైలాగ్ సెషన్‌ను నిర్వహించాయి. ‘ఇస్రో లక్ష్యం దేశానికి సేవ చేయడమే తప్ప అంతరిక్ష రంగంలో ఆధిపత్య పోరులో చేరడం కాదు. ఇస్రోకు ఏది చేయాలన్నా స్వేచ్ఛ కావాలి. స్పేస్ టెక్నాలజీలో వ్యాపార అవకాశాల కోసం పర్యావరణ వ్యవస్థను రూపొందించడం ద్వారా స్వాతంత్ర్యం సాధించవచ్చని ఆయన అన్నారు. చంద్రునికి సంబంధించిన మిషన్లు చాలా ఖరీదైనవని ఇస్రో చైర్మన్ అన్నారు. అటువంటి పరిస్థితిలో, ఇస్రోకు నిధుల కోసం ప్రభుత్వంపై మాత్రమే ఆధారపడలేమన్నారు.ఇస్రోలకు వ్యాపార అవకాశాలను కల్పించాలని సోమనాథ్ అన్నారు. మీరు దీన్ని కొనసాగించాలనుకుంటే, మీరు ఇస్రో ఉపయోగాన్ని నిరూపించుకోవాలి. లేకుంటే మనం ఏదైనా పని చేసినప్పుడు దానిని ఆపమని ప్రభుత్వం కోరుతుందన్నారు. దీనికి సంబంధించి ఇస్రో కేవలం స్పేస్ వర్క్ కంటే చాలా ఎక్కువ చేస్తుందన్నారు. ప్రస్తుతం మత్స్యకారులకు సలహాలు ఇస్తున్నామని చెప్పారు. మత్స్యకారులకు తమ చేపలు ఎక్కడ దొరుకుతాయో కూడా మేము సలహా ఇస్తున్నామన్నారు. దీంతో మత్స్యకారులు తమ పడవలకు అవసరమైన డీజిల్‌ను చాలా వరకు ఆదా చేసుకోవచ్చని తెలిపారు. 2014 నుంచి 2024 మధ్య ఈ పదేళ్లలో అంతరిక్ష రంగం దేశ జీడీపీకి 60 బిలియన్ డాలర్లు సమకూర్చిందని నివేదిక వెల్లడించింది. ఈ రంగంలో వెచ్చించే ప్రతి డాలర్‌కు 2.54 డాలర్ల ఆదాయం వస్తోందని తెలిపింది. 2023 నాటికి భారత అంతరిక్ష రంగం ఆదాయం 6.3 బిలియన్ డాలర్లకు చేరి.. ప్రపంచంలో ఎనిమిదో అతిపెద్ద స్పేస్ ఎకానమిగా నిలిచింది.ఈ ఏడాదిలోని 96,000 ఉద్యోగాలతో సహా 4.7 మిలియన్ ఉద్యోగాలను సృష్టించింది. 2024 నాటికి భారత అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ విలువ సుమారు రూ. 6,700 కోట్లు (8.4 బిలియన్ డాలర్లు), గ్లోబల్ స్పేస్ ఎకానమిలో ఇది 2%–3% వాటా. ఇది 2025 నాటికి 6% వృద్ధి సాధించి 13 బిలియన్ డాలర్లకు చేరుకుంటుంది. వచ్చే దశాబ్దం నాటికి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 10% వాటాను స్వాధీనం చేసుకోవాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుంది.ఇస్రో ఏర్పడినప్పటి నుంచి గత 55 ఏళ్లలో ఇప్పటి వరకు పెట్టిన మొత్తం పెట్టుబడి అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా ఒక్క సంవత్సరం బడ్జెట్ కంటే తక్కువ. ఇస్రో ప్రస్తుత వార్షిక బడ్జెట్ సుమారు 1.6 బిలియన్ డాలర్లు కాగా... నాసా ప్రస్తుత వార్షిక బడ్జెట్ 25 బిలియన్ డాలర్లు. ఇది అంతరిక్షంపై భారత్ చేస్తున్న వ్యయం కంటే దాదాపు 15.5 రెట్లు అధికం. భారతదేశంలో ప్రస్తుతం 400 ప్రైవేట్ స్పేస్ కంపెనీలు ఉన్నాయి. 2020లో ఇది కేవలం 54 మాత్రమేఇస్రో అంచాన ప్రకారం గతేడాది డిసెంబరు 31 వరకు ప్రయివేట్, విద్యా సంస్థలకు చెందిన వాటితో కలిసి 127 ఉపగ్రహాలను నింగిలోకి పంపిది. అలాగే, 97 రాకెట్లను ప్రయోగించి, 432 విదేశీ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చించింది. నివేదిక ప్రకారం.. ఇస్రో ఉపగ్రహ ఆధారిత వాతావరణ అంచనాల ద్వారా రోజూ 8 లక్షల మత్స్యకారులు, 140 కోట్ల మంది భారతీయులు ప్రయోజనం పొందుతున్నారు. 25 సెంటీమీటర్ల రిజల్యూషన్‌తో భారత్‌కు చెందిన గూఢచారి ఉపగ్రహాలు ప్రపంచంలోనే అత్యుత్తమమైనవి.ఇతర గ్రహాలపై అన్వేషణ, పరిశోధనల్లోనూ భారత్ ముందుంది. చంద్రుడి, అంగారకుడి కక్ష్యలకు తొలి ప్రయత్నాల్లోనే గుర్తించి భారత్ చరిత్ర సృష్టించింది. చంద్రయాన్–3 ద్వారా చంద్రుడి దక్షిణ ధ్రువంపై విజయవంతంగా దిగిన ఇస్రో.. ప్రస్తుతం ఆదిత్య ఒ–1 ఉపగ్రహం ద్వారా సూర్యుని 24లీ7 అధ్యయనం చేస్తోంది.భారతదేశ అంతరిక్ష కార్యక్రమం యొక్క ప్రయోజనాలను అంచనా వేసే యూరోపియన్ స్పేస్ కన్సల్టెన్సీ నోవాస్పేస్ సహకారంతో ఇస్రో రూపొందించిన భారతీయ అంతరిక్ష కార్యక్రమాన్ని సోషియో–ఎకనామిక్ ఇంపాక్ట్ అనాలిసిస్‌ను సోమనాథ్ ప్రస్తావించారు. అయితే, డాలర్ల పరంగా అంతరిక్ష రంగం పొందుతున్న రాబడుల గురించి నివేదిక పేర్కొంది. భారత్ ఇటీవల అంతరిక్ష ప్రయోగాల కోసం రూ. 22.7 వేల కోట్ల బడ్జెట్‌తో భారీ ప్రణాళికను ప్రకటించింది. దీనిలో చంద్రుడిపై జరిగే ప్రయోగంలో తదుపరి దశ, శుక్రుడి అధ్యయనానికి ఆర్బిటర్‌ను పంపడం, భారతీయ అంతరిక్ష కేంద్రం మొదటి భాగాన్ని నిర్మించడం, ఉపగ్రహాలను ప్రయోగించడానికి పునర్వినియోగ రాకెట్‌ను అభివృద్ధి చేయడం వంటివి ఉన్నాయి.అంతరిక్ష ప్రాజెక్టుల కోసం ఒక్కసారి భారత్ కేటాయించిన అతి పెద్ద బడ్జెట్ ఇదే. కానీ, ఈ మిషన్లను పరిశీలిస్తే బడ్జెట్ చాలా తక్కువగా ఉన్నట్లు అనిపిస్తుంది. ఇవన్నీ జరిగితే ఇతర దేశాలతో పోల్చినప్పుడు మరోసారి తక్కువ బడ్జెట్‌లో అద్భుతమైన ఫలితాలను సాధించిన భారతీయ స్పేస్ ప్రోగ్రామ్‌గా ఇది నిలుస్తుంది.అంతరిక్ష యాత్రలను భారత్ తక్కువ ఖర్చుతో నిర్వహిస్తుండటంపై ప్రపంచవ్యాప్తంగా నిపుణులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) మంగళ్‌యాన్ ప్రాజెక్టును కేవలం రూ. 622 కోట్ల ఖర్చుతో చేయగలిగింది.గత సంవత్సరం చంద్రయాన్–3 కోసం దాదాపు రూ. 630 కోట్లు ఖర్చు చేసింది. అప్పట్లో గ్రావిటీ అనే హాలీవుడ్ సినిమాకు ఇంతకన్నా ఎక్కువ బడ్జెట్ (రూ. 841 కోట్లు) పెట్టినట్లు ప్రచారం జరిగింది.నాసా తయారు చేసిన మావెన్ ఆర్బిటర్ ఖరీదు సుమారు రూ. 4,800 కోట్లు. చంద్రయాన్–3 సక్సెస్‌ఫుల్ ల్యాండింగ్‌కు ముందు, క్రాష్ అయిన రష్యా లూనా–25 మిషన్ ఖర్చు దాదాపు రూ. 1,118 కోట్లు.భారత్ చాలా తక్కువ ఖర్చుతోనే ఎంతో విలువైన వర్క్ చేస్తోందని శాస్త్రవేత్తలు అంటున్నారు. చంద్రునిపై నీటి జాడల కోసం చంద్రయాన్–1 చేపట్టగా, అంగారకుడి వాతావరణంలో మీథేన్‌ను మంగళ్‌యాన్ అధ్యయనం చేసింది. ఇక చంద్రయాన్–3 పంపిన చిత్రాలను, డేటాను అంతరిక్ష పరిశోధకులు నిశితంగా పరిశీలిస్తున్నారు.

# ఏఐతో వైద్య రంగంలో అద్భుతాలు.. వేగంగా వ్యాధి నిర్ధారణ, చికిత్సలు

**క్లిష్టమైన డేటాను ఏఐ సులభంగా విశ్లేషించగలదు**

**మానవ పరమైన తప్పిదాలకు చెక్**


**వైద్యుల పని సులభతరం**


**దీంతో రోగులకు మెరుగైన వైద్య సూచనలు**

**రోగి ఇంటి నుంచే చికిత్సలకు వెసులుబాటు**

**వేగంగా నూతన ఔషధాల పరిశోధన**







మనిషి తన మేధస్సుతో (ఇంటెలిజెన్స్) నాటి నుంచి నేటి వరకు ఎంతో పురోగతి సాధించగా, ఇప్పుడు కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్/ఏఐ) ప్రపంచాన్ని మరింత ఆధునికత వైపు తీసుకెళ్లనుంది. ఎన్నో రంగాల్లో కృత్రిమ మేధ అనివార్యం కాగా, ముఖ్యంగా వైద్యం, ఆరోగ్య సంరక్షణ రంగాన్ని ఇది కొత్త పుంతలు తొక్కించనుంది. రోగుల సంక్షేమం, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, చికిత్స ఇలా మొత్తంగా ఆరోగ్య నిర్వహణను వేగవంతం, సమర్థవంతంగా మార్చడమే కాదు, సులభతరం చేయనుంది. ఆరోగ్య సంరక్షణ, వైద్య సేవల్లో ఏఐ ఏ విధమైన మార్పులు తీసుకురానుందనే విషయాన్ని గమనించినట్టయితే..

## వ్యాధి నిర్ధారణ పరీక్షలు/కచ్చితమైన చికిత్సలు

ఒక ల్యాబ్ టెక్నీషియన్ ఒక రోజులో కొన్ని నమూనాలనే పరీక్షించగలడు. కానీ, ఏఐ ఆధారిత మెషిన్లు తక్కువ సమయంలోనే వేలాది పరీక్షలు నిర్వహించగలవు. దీనివల్ల ఫలితాల్లోనూ కచ్చితత్వం పెరుగుతుంది. ఇదంతా ప్రోగ్రామింగ్ పైనే ఆధారపడి ఉంటుంది. ఒక వైద్యుడు ఒక రోగి కోసం మహా అయితే కొన్ని నిమిషాలే కేటాయించగలడు. రోజువారీగా ఉండే రోగుల రద్దీపైనే ఎంత సమయం వెచ్చించడం అన్నది ఆధారపడి ఉంటుంది.

క్లిష్టమైన ఆరోగ్య సమస్యలతో వచ్చిన వారికి వైద్యులు ఎన్నో పరీక్షలు రాస్తుంటారు. అవి చేయించుకుని రిపోర్టులు తీసుకెళ్లి ఇస్తే వాటిని వివరంగా చూసే తీరిక వారికి ఉండదు. వేగంగా పేజీలు తిప్పేసి మందులు రాసి పంపిస్తుంటారు. దీనివల్ల అన్ని సందర్భాల్లోనూ సమస్యలు వెంటనే నయం అవుతాయన్న గ్యారంటీ ఉండదు. కానీ ఏఐ దీన్ని మరింత సమర్థవంతంగా మార్చగలదు. ఒక రోగికి సంబంధించి ఇమేజ్ లు, రికార్డులు అన్నింటినీ ఏఐ పరిశీలించి ఒక చక్కని నివేదిక ఇవ్వగలదు. ఎక్స్ రే, ఎంఆర్ఐ, స్కాన్, సీటీ స్కాన్ ఇమేజ్ లను మనుషులతో పోలిస్తే ఏఐ మరింత కచ్చితంగా విశ్లేషించగలదు. దీనివల్ల మానవ తప్పిదాలను నివారించొచ్చు. ఇమేజ్ ల ఆధారంగా రోగికి ఉన్న సమస్యపై ఏఐ ఇచ్చిన నివేదికను రేడియాలజిస్టులు, ఇతర స్పెషలిస్ట్ వైద్యులు సులభంగా అర్థం చేసుకోగలరు. అవసరమైతే వారు కూడా మరోసారి వేగంగా ఇమేజ్ ను పరిశీలించగలరు. సమయం ఆదాకు తోడు కచ్చితత్వం ఇందులో సాధ్యపడుతుంది.

ఇప్పుడు చాట్ జీపీటీ ఏం చేస్తుందో చూస్తున్నారుగా.. ఏది అడిగినా దాదాపు చక్కని సమాచారాన్ని వేగంగా మన ముందు ఉంచుతోంది. ఆ సమాచారం అంతా కూడా నెట్ పేజీల నుంచే తెస్తోంది. అలాగే, వ్యాధి నిర్ధారణలోనూ ఒక రోగికి సంబంధించిన రికార్డులను ఏఐ టెక్నాలజీ అద్భుతంగా విశ్లేషించి, వేగంగా నివేదిక ఇవ్వగలదు. ఈ నివేదిక ఆధారంగా రోగికి ఎలాంటి చికిత్స అవసరమో డాక్టర్ సులభంగా నిర్ణయించి సూచించగలరు. అప్పుడు డాక్టర్లు, రోగుల సమయం కూడా ఆదా అవుతుంది. వైద్యులపై పని భారం తగ్గుతుంది. దాంతో వారు రోగుల సంరక్షణపై మరింత సమయం వెచ్చించగలరు. మెరుగైన వైద్యానికి వీలు పడుతుంది.

రోగికి సరైన ఔషధాలు సూచించడం చికిత్సలో అత్యంత కీలకమైన అంశం అవుతుంది. ఏఐ దీన్ని మరింత మెరుగుపరుస్తుంది. రోగి జన్యువులు, జీవనశైలి విధానం, వ్యాధి నిర్ధారణ పరీక్షల సమాచారం వీటన్నింటినీ ఏఐ విశ్లేషిస్తుంది. దీంతో విడిగా ఒక్కో రోగికి అనుకూలమైన, సమర్థవంతమైన చికిత్స అందించడం సాధ్యపడుతుంది. రోగి డేటా ఆధారంగా భవిష్యత్తులో రాబోయే ఆరోగ్య సమస్యలను కూడా ఏఐ టెక్నాలజీ ముందే గుర్తించగలదు. దీంతో వాటి నివారణపై దృష్టి పెట్టడం వీలవుతుంది.

## ఔషధ పరిశోధన వేగవంతం

ఒక కొత్త ఔషధాన్ని పరిశోధించి మార్కెట్లోకి తీసుకురావాలంటే కనీసం పదేళ్లు పడుతుంది. ఏఐ దీన్ని మరింత వేగవంతం చేయగలదు. క్లిష్టమైన బయోలాజికల్ డేటాను ఏఐ సులభంగా విశ్లేషించగలదు. అది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కనుక మనిషికి ఉండే పరిమితులు ఉండవు. తప్పులను దాదాపు నివారించొచ్చు. ప్రభావవంతమైన ఔషధాలను గుర్తించగలదు. వాటి సామర్థ్యాన్ని తేల్చగలదు. దీనివల్ల తక్కువ సమయంలోనే సమర్థవంతమైన నూతన ఔషధాలను తీసుకురావడం వీలు పడుతుంది. దీనివల్ల ఎంతో ఖర్చు ఆదా అవుతుంది. ముఖ్యంగా క్లినికల్ ట్రయల్స్ లో డేటా పరంగా ఏఐ ఎంతో ఉపయోగపడుతుంది. ఔషధ పరీక్షల్లో డేటాకు చాలా ప్రాధాన్యం ఉంటుంది. అంతేకాదు ఒక ఔషధానికి సంబంధించి వేలు, లక్షలాది పేజీల డేటా ఉంటుంది. దీన్ని కచ్చితత్వంతో విశ్లేషించడం మనుషుల కంటే ఈ టెక్నాలజీయే సమర్థవంతంగా, వేగంగా చేయగలదు.

## టెలీ హెల్త్

ఏఐ వల్ల మరో సౌలభ్యం ప్రతిదానికీ రోగి వైద్యుడి వరకు వెళ్లాల్సిన అవసరం తప్పుతుంది. రోగి తాను ఉన్న చోట నుంచే ఈ టెక్నాలజీ సాయంతో వైద్యుడి సలహా, సూచనలు పొందొచ్చు. టెలీ హెల్త్ రూపంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఈ సేవలను ఏఐ మరింత మెరుగుపరుస్తుంది. వేగవంతం చేస్తుంది. రోగి ఎక్కడున్నా, అతడికి సంబంధించిన తాజా సమాచారం ఏఐ ఆధారిత హెల్త్ గ్యాడ్జెట్ల (పరికరాలు) సాయంతో వైద్యుడికి చేరవేయగలదు. బ్లడ్ షుగర్, బీపీ, ఆక్సిజన్, హృదయ స్పందనలు తదితర ప్యారా మీటర్లు ఎలా ఉన్నదీ వైద్యులకు ఏఐ ఎప్పటికప్పుడు తాజా సమాచారం ఇస్తుంది. దాంతో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యుడు సూచిస్తాడు. ముఖ్యంగా వైద్య సేవలు అంతగా అందుబాటులో లేని మారుమూల ప్రాంతాలకు ఇది ఎక్కువ ఉపయోగకరం. మెరుగైన వైద్య సేవలను వేగంగా అందించడంలో సాయపడుతుంది. కొన్ని సర్జరీల తర్వాత రోగులు కోలుకోవడాన్ని ఏఐ టెక్నాలజీతో పర్యవేక్షించొచ్చు. గాయపడిన వారు, వైకల్యంతో బాధపడే వారు చికిత్సతో పొందుతున్న ఫలితాలను వైద్యులు రిమోట్ గా విశ్లేషించడం సాధ్యపడుతుంది.

### నిర్వహణ సులభతరం

వైద్యుల అపాయింట్ మెంట్, పేషెంట్ రికార్డుల నిర్వహణ, బీమా క్లెయిమ్ ల వ్యవహారాలు చూడడాన్ని ఏఐ చేయగలదు. దీనివల్ల విలువైన మానవ వనరులను ఆదా చేసుకోవచ్చు. దీనివల్ల ఖర్చు కూడా తగ్గుతుంది.

### వైద్య విద్య కొత్త పుంతలు

వైద్య విద్యలో ప్రాక్టికల్స్ కు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. ఏఐ దీన్ని నవీకరించగలదు. మెడికల్ కోర్సులు చేసే అభ్యర్థులకు నేర్చుకోవడాన్ని సులభతరం చేస్తుంది. వర్చువల్ రియాలిటీ, ఆగ్మెంటెడ్ రియాలిటీ ఇందుకు సాయపడతాయి.

ఇవి కాకుండా వైద్య రంగంలో సరఫరా వ్యవస్థ ఎంతో కీలకమైనది. కరోనా వచ్చినప్పుడు సప్లయ్ చైన్ లో సమస్యలను చూశాం. కానీ, ఏఐ టెక్నాలజీ విరివిగా అందుబాటులోకి వస్తే సప్లయ్ చైన్ మరింత బలపడుతుంది. ఔషధాలు, ఉపకరణాలు తదితర ఇన్వెంటరీ నిర్వహణ, అసలు డిమాండ్ ఎంత మేర ఉంది, దానికి తగ్గట్టు వేగంగా సరఫరా ఎలా చేయాలి? అనేది ఏఐతో సులభతరం అవుతుంది. దీనివల్ల సమయం, ఖర్చు ఆదా అవుతుంది. వైద్య రంగంలో వస్తున్న మార్పులు, కొత్త వ్యాధులు ప్రబలడం తదితర సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరిస్తూ, విశ్లేషిస్తూ ముందస్తు నివారణ చర్యలను సైతం ఏఐ సూచించగలదు.



జాన్వీ కపూర్ గ్లామరస్ త్రోబ్యాక్ స్నాప్‌లు

# అతిగా ప్లాన్ చేస్తే అంతేగా.. మలైకా నిరాశ!



మలైకా అరోరా- అర్జున్ కపూర్ జంట బ్రేకప్ గురించి తెలిసిందే. అర్జున్ ఈ విషయాన్ని అధికారికంగా ధృవీకరించాడు. ఆ తరవాత మలైకా జీవితంలోని నిర్వేదాన్ని ఏదో ఒక సందేశం ద్వారా బాహ్య ప్రపంచానికి ఆవిష్కరిస్తోంది. వీలున్న ప్రతిసారీ నిర్లిప్తంగా నిగూఢంగా ఏదో ఒక పోస్ట్ పెడుతూ సోషల్ మీడియాల్లో అలజడి సృష్టిస్తోంది.అర్జున్ కపూర్ అతను ఒంటరిగా ఉన్నాడని ధృవీకరించినప్పటి నుండి, మలైకా అరోరా తన నిగూఢమైన ఇన్‌స్టా పోస్ట్‌లతో చర్చగా మారుతోంది. మలైకా నేరుగా ప్రస్తావించకపోయినా తన పోస్ట్‌లు పుష్కలంగా సంచలనం సృష్టించాయి. జీవితాన్ని ఎలా నడిపించాలో చెబుతూ..అద్భుతమైన కోట్‌తో కూడిన తాజా ఇన్‌స్టా పోస్ట్ ఇప్పుడు వైరల్ అవుతోంది. మలైకా తాజాగా ఒక కోట్‌ను షేర్ చేసింది, %--%అతిగా ప్లాన్ చేయవద్దు. మీరు ఏం ప్లాన్ చేసుకున్నా కానీ.. జీవితం దాని స్వంత ప్రణాళికలను కలిగి ఉంటుంది. ఎల్లప్పుడూ గుర్తుంచుకోండి. మీ జీవితంలోని కొన్ని అందమైన క్షణాలు వాస్తవానికి ప్రణాళిక లేనివి%--% అని చాలా అందమైన విషయాన్ని అంతే హృద్యంగా చెప్పుకొచ్చింది.మలైకా వ్యక్తిగత కల్లోలాలను ఎదుర్కొంటూ కొన్ని నెలల పాటు సవాళ్లను ఎదుర్కొంది. దాదాపు ఆరేళ్ల తర్వాత అర్జున్ కపూర్‌తో విడిపోయిన తర్వాత ఇటీవల తన తండ్రిని కోల్పోయింది. ఈ కష్టాలు ఎన్ని ఉన్నా మలైకా సానుకూలతతో ముందుకు వెళ్లాలని నిశ్చయించుకుంది. మలైకా అరోరా - అర్జున్ కపూర్ 2018లో డేటింగ్ ప్రారంభించారు, అర్బాజ్ ఖాన్ నుండి విడాకులు తీసుకున్న అనంతరం అర్జున్ తో మలైకా ప్రేమాయణం నిరంతరం హెడ్ లైన్స్ లోకొచ్చింది.



హన్సిక తన ప్రత్యేకమైన స్టైల్‌తో అదరగొట్టిం ది

# వరుణ్ తేజ్.. లైన్ లో మరో ఫ్లాప్ డైరెక్టర్?



తెలుగు సినిమా రంగంలో ఇటీవల వరుస డిజాస్టర్స్ అందుకున్న హీరోల్లో వరుణ్ తేజ్ ఒకరు. ఇక ఇప్పుడు ఈ మెగా ప్రిన్స్ తన సక్సెస్ ట్రాక్‌ను తిరిగి సెట్ చేసుకునేందుకు సిద్ధమవుతున్నాడు. ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న "మట్కా" చిత్రంతో మరలా బలంగా పుంజుకోవాలనే ఆశతో ఉన్నాడు. కరుణ కుమార్ దర్శకత్వంలో రూపొందిన ఈ గ్యాంగ్‌స్టర్ డ్రామా, వరుణ్ తేజ్ అభిమానులను ఎంటర్‌టైన్ చేయడంలో విజయం సాధిస్తుందని నిర్మాతలు విశ్వసిస్తున్నారు.

మూవీ ట్రైలర్‌కి మంచి స్పందన వచ్చింది, ఇందులోని మాస్ యాక్షన్ సీన్స్ ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో పాటు వరుణ్ తేజ్ పాత్రలోని విభిన్న లుక్స్ ఈ చిత్రానికి పాజిటివ్ హైప్ తెచ్చాయి. "లక్కీ భాస్కర్"తో ఇటీవల సాలీడ్ హిట్ అందుకున్న హీరోయిన్ మీనాక్షి చౌదరి ఈ చిత్రంలో నటిస్తుండగా, అదే సినిమాకు సంగీతం అందించిన జివి ప్రకాష్ కుమార్ కూడా మట్కా చిత్రానికి పని చేయడం మరో విశేషం. ఇక వరుణ్ తేజ్ మట్కా అనంతరం మరికొన్ని క్రేజీ కాంబినేషన్స్ కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు.

మట్కా తరువాత వరుణ్ తేజ్ ఎలాంటి ప్రాజెక్ట్ చేయబోతున్నాడు అనే ఆసక్తి కూడా ఉంది. లేటెస్ట్ టాక్ ప్రకారం, మేర్లపాక గాంధీ చెప్పిన కథను వరుణ్ తేజ్ అంగీకరించారని టాక్. రాయలసీమ నేపథ్యంలో హారర్ మరియు కామెడీ అంశాలను మిళితం చేసిన ఈ వెరైటీ కథతో ప్రేక్షకులను అలరించేందుకు గాంధీ సిద్ధమవుతున్నారు. కెరీర్ ప్రారంభంలో "వేంకటాద్రి ఎక్స్‌ప్రెస్" మరియు "ఎక్స్‌ప్రెస్ రాజా" సినిమాలతో హిట్‌లు అందుకున్న గాంధీకి ఆ తర్వాత పెద్దగా విజయాలు దక్కలేదు."కృష్ణార్జున యుద్ధం", "మాస్ట్రో" వంటి సినిమాలు ఆశించిన స్థాయిలో విజయాన్ని సాధించకపోయినప్పటికీ అతనికి మంచి అవకాశాలు అందుతున్నట్లు తెలుస్తోంది. ఈసారి గాంధీ పక్కా హిట్ కోసం వరుణ్ తేజ్ కోసం కథ సిద్ధం చేశాడని టాక్. ఇదిలా ఉంటే, గద్దలకొండ గణేష్ వంటి మాస్ రోల్స్ తో మంచి క్రేజ్ తెచ్చుకున్న వరుణ్ తేజ్ ఆ తర్వాత విభిన్నమైన ప్రయోగాలు చేయడంతో మాస్ ఆడియన్స్ కొంత దూరమైపోయారని చెప్పవచ్చు. అందుకే మట్కాతో మళ్ళీ ఆ రేంజ్ కిక్ ఇవ్వడానికి రెడీ అవుతున్నాడు. ఈ చిత్రం హిట్ అయితే, వరుణ్ కెరీర్‌లో మరో మంచి మలుపు రావడం ఖాయం. అలాగే మరో కొత్త దర్శకుడికి కూడా వరుణ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది.